PRABHATA SURYA
ప్రభాత సూర్య
తెలుగు దిన పత్రిక
www.suryaa.news
వేల రూ.5/ - పేజీలు : 8 శనివారం 2 ఆగస్టు 2025 సంపుటి: 01, సంచిక : 87
PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

## అధిక సుంకాలతో జీడీపీ తగ్గొచ్చు

అమెరికా విధిస్తున్న అధిక సుంకా లు భారత జీడీపీని దెబ్బతీయను న్నాయని విత్త సంస్థ బార్క్‌లెస్ విశ్లేషించింది. భారత వస్తువులపై 25 శాతం సుంకాలు సహా రష్యన్ దిగుమతు లపై అదనపు జరిమానా విధిస్తున్నట్టు ట్రంప్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ పరిణా మం ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో భారత జీడీపీని 30 బేసిస్ పాయిం ట్లు (0.3 శాతం) తగ్గించనుందని అంచనా వేసింది. అమెరికాతో వాణిజ్య చర్చలు కొనసా గుతు న్నందున.. తుది సుంకాలు 25 శాతం కంటే తక్కువగా ఉండవచ్చని పేర్కొంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో భారత వృద్ధి 6.5 శాతంగా ఉండొచ్చని ఆర్‌బిఐ, ఐఎంఎఫ్ 6.4 శాతంగా, ఆసియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ 6.5 శాతంగా అంచనా వేశాయి. అమెరికా అధిక సుంకాలతో భారత్‌కు చెందిన ఫార్మాస్యూటికల్స్, రత్నాలు, వస్త్రాలు వంటి రంగాలు సుంకాల ప్రభావాన్ని ఎదుర్కొనే అవకాశం

విలేకరులు కావలెను
సీనియర్ జర్నలిస్టుల సారథ్యంలో వస్తోన్న జాతీయ తెలుగు దినపత్రిక 'సూర్య' కి నిబద్ధత కలిగిన యువ, నవతరం కలం యోధులు కావాలి.
96667 32777
ప్రభాత సూర్య
www.suryaa.news



# కష్టం మీది... అధికారం మాది!

## కమ్యూనిస్టుల సహకారం వల్లే మేం అధికారంలోకి వచ్చాం

- మరోసారి మేము గెలిచేందుకు సహకారం అందించండి
- నేడు ఆవారాగాళ్లు కూడా జర్నలిస్టు ముసుగేసుకుంటున్నారు
- ప్రెస్‌మీట్లలో అలాంటివాళ్లను కొట్టాలన్నంత కోపం వస్తది
- నవ తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో సీఎం రేవంత్ రెడ్డి
- హాజరైన మంత్రి పొంగులేటి, సీపీఎం నేతలు

సూర్య హైదరాబాద్

రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడా నికి కమ్యూనిస్టు ఉద్యమాలే కారణమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. 2004, 2023లలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాలను ఏర్పాటు చేయడంలో కమ్యూనిస్టులు సహకారం అందించారని తెలిపారు. ఈ అధికారం ఇలాగే కొనసాగడానికి, మరోసారి తాము అధికారంలోకి రావడానికి కూడా కమ్యూనిస్టులు సహ కరించాలని కోరారు. కమ్యూనిస్టులు ఒక పార్టీని అధికారంలోకి తీసుకురావడంకంటే, అధికారంలో ఉన్నోడిని దించేయటంలో ముందుంటారని చురకలంటించారు. భవిష్యత్‌లో కూడా కాంగ్రెస్%–% కమ్యూనిస్టుల మధ్య సహకారం ఇలాగే కొనసాగాలని ఆకాంక్షించారు. 'కృషి మీది.. అధికారం మాది.. సహకారం కొన సాగాలి'అని కమ్యూనిస్టులను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. నవ తెలంగాణ దినపత్రిక దశమ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా - మిగతా2లో



## బిహార్‌లో తగ్గిన ఓటర్లు 65 లక్షలు

- ముసాయిదా జాబితా విడుదల
- సవరణకు సెప్టెంబరు 1 వరకు గడువు
- 38 జిల్లాల ముసాయిదాలను ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచారు



## పార్లమెంట్‌లో ఆగని రగడ

- పదో రోజు సైతం యథావిధిగా ప్రతిపక్షాల ఆందోళన
- ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణపై వెంటనే చర్చించాలని విపక్షాల పట్టు
- ఉభయసభలు సోమవారానికి వాయిదా



## గొర్రెల స్కామ్ రూ.1,000 కోట్లపైనే!

- స్వాధీనం చేసుకున్న ఆధారాల ప్రకారం అంచనా వేస్తున్నాం
- గొర్రెలు కొనకుండానే.. లబ్ధిదారులు లేకుండానే నిధులు మళ్లించారు
- 200 మ్యూల్ బ్యాంకు ఖాతాల్లోకి గొర్రెల కొనుగోలు సొమ్ము పంపారు
- ఈ ఖాతాలకు ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లతో లింక్‌లు గుర్తించాం
- నాటి మంత్రి తలసాని ఓఎస్డీ కల్యాణ్ ఇంట్లో సోదాల్లో కీలక పత్రాలు
- వివరాలు వెల్లడించిన ఈడీ జాయింట్ డైరెక్టర్ కార్యాలయం

సూర్య హైదరాబాద్

గొర్రెల పంపిణీ పథకంలో రూ.వెయ్యి కోట్లకుపైనే గోల్‌మాల్ జరిగినట్టు ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అధికారులు అంచనాకు వచ్చారు. ఈ మేరకు ఈడీ హైదరాబాద్ జోనల్ కార్యాలయం శుక్రవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొంది. మొత్తం 200లకు పైగా మ్యూల్, డమ్మీ బ్యాంక్ అకౌంట్లతో ప్రభుత్వ అధికారులు, ప్రైవేట్ వ్యక్తులు, బ్రోకర్లు కలిసి సర్కార్ ఖజానాకు గండి కొట్టినట్టు ఈడీ వెల్లడించింది. గొర్రెల పంపిణీ పథకం కుంభకోణం కేసు దర్యాప్తులో భాగంగా బుధవారం ఎనిమిది ప్రాంతాల్లో నిర్వహించిన సోదాల్లో పలు కీలక ఆధారాలు లభించినట్టు ఈడీ అధికారులు తెలిపారు. నాటి మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్‌కు - మిగతా2లో

## 25 శాతం సుంకాలు ఇక అధికారికం



- అన్నంత పనీ చేసిన ట్రంప్
- అధికారిక ఉత్తర్వులపై సంతకం
- భారత్‌పై పెంపు, పాక్‌పై 10% తగ్గింపు
- 69 దేశాలకు వడ్డింపులు, వారంలో అమల్లోకి



## అణుబాంబు లాంటి ఆధారాలున్నాయ్

- ఈసీ భాజపాకు ఓట్ల చౌర్యం చేస్తోందన్న రాహుల్ గాంధీ
- ఇది రాజద్రోహం కంటే తక్కువేమీ కాదు
- మీరు పదవీ విరమణ చేసి ఉండవచ్చు

## సుప్రీం తీర్పు నేపథ్యంలో ఉపఎన్నికలు ఖాయం

- బీఆర్ఎస్‌కు ఎంపీలు ఉంటే లోక్‌సభలో కొట్లాడేవారు
- బనకచర్లపై రాజకీయ, న్యాయపరమైన పోరాటం
- కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని ఎండగట్టేలా సభ
- కాంగ్రెస్, బీజేపీ ఎంపీల చేతగానితనంతో తెలంగాణకు అన్యాయం
- ముఖ్య నేతలతో కొనసాగుతున్న కేసీఆర్ భేటీ



సూర్య హైదరాబాద్

బనకచర్ల లింకు ప్రాజెక్టును నిర్మించి తీరుతామని ఏపీ సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ చేసిన వ్యాఖ్యలపై సీఎం రేవంత్, రాష్ట్ర ప్రభుత్వం మౌనంగా ఉండటాన్ని ఎండగట్టాలని బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు అభిప్రాయపడ్డారు. ప్రస్తుత పరిస్థితుల్లో బీఆర్ఎస్‌కు లోక్‌సభలో డజను మంది ఎంపీలు ఉంటే బనకచర్ల అంశంపై గట్టిగా కొట్లాడేవారని పేర్కొన్నారు. రాష్ట్రానికి చెందిన కాంగ్రెస్, బీజేపీ ఎంపీల చేతగానితనంతో తెలంగాణకు అన్యాయం జరుగుతోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. బనకచర్లపై రాజకీయ, న్యాయపరమైన పోరాటానికి బీఆర్ఎస్ సన్నద్ధం - మిగతా2లో

## 'బ్యారేజీల నిర్మాణం' మంత్రివర్గ ఆమోదం లేకుండానే

### కాళేశ్వరం నివేదికలో ప్రస్తావించిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్!

### రిపోర్టును సీఎం రేవంత్‌రెడ్డికి అందించిన అధికారులు



సూర్య హైదరాబాద్

కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణానికి మంత్రివర్గం అనుమతి లేదని జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ తన నివేదికలో స్పష్టం చేసినట్లు తెలిసింది. తుమ్మిడిహెట్టి వద్ద నీటి లభ్యత లేదని కేంద్ర జలసంఘం చెప్పడం వల్లే మేడిగడ్డ వద్దకు మార్చారనేది వాస్తవం కాదని, జలసంఘం నీటి లభ్యత లేదని చెప్పలేదని.. ముందుగానే ఓ నిర్ణయానికి వచ్చి మేడిగడ్డ నుంచి నీటిని మళ్లించేలా ప్రాజెక్టును రూపొందించారని కూడా పేర్కొన్నట్లు తెలిసింది. - మిగతా2లో

## కాంగ్రెస్ హయాంలోనే వైటీపీఎస్ పనుల్లో కదలిక



# 'బ్యారేజీల నిర్మాణం' మంత్రివర్గ ఆమోదం లేకుండానే

-మొదటిపేజీ తరువాయి

అప్పటి ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు ప్రోద్బలంతోనే అధికారులు బ్యారేజీల నిర్మాణ స్థలం సహా అన్ని అంశాలను అమలు చేశారని వివరంగా పేర్కొన్నట్లు సమాచారం. తుమ్మిడిహెట్టి నుంచి మార్చడం, నీటి లభ్యత అంశంలో అప్పటి కేంద్ర జలశక్తిశాఖ మంత్రి ఉమాభారతి రాసిన లేఖ సహా అనేక అంశాలను నివేదికలో ప్రస్తావించినట్లు తెలిసింది. బ్యారేజీల నిర్మాణం మార్పుతో పాటు అనేక అంశాలు ప్రభుత్వ నిర్ణయాలుగా కాకుండా.. వ్యక్తిగతంగానే అమలు చేసినట్లుగా ఉందని ప్రస్తావించినట్లు విశ్వసనీయవర్గాల సమాచారం. తుమ్మిడిహెట్టి నుంచి మేడిగడ్డకు మార్చడం, అంచనాల పెంపు గురించి కూడా కమిషన్ నివేదికలో సవివరంగా పేర్కొన్నట్లు తెలిసింది. మేడిగడ్డ బ్యారేజి కుంగి.. ఏడో బ్లాక్ పియర్స్ దెబ్బతినడం, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లో సీపేజీ ఏర్పడిన నేపథ్యంలో.. దీనిపై విచారణకు 2024 మార్చిలో ప్రభుత్వం నియమించిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ గురువారం తన నివేదికను సమర్పించిన సంగతి తెలిసిందే. ఈ నివేదికను ఉన్నతాధికారులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి శుక్రవారం అందజేశారు. విశ్వసనీయవర్గాల సమాచారం ప్రకారం.. బ్యారేజీలకు వాప్కోస్ సంస్థ డీపీఆర్ తయారు చేయడం నుంచి నిర్మాణం పూర్తయ్యే వరకు అనేక వైఫల్యాలు చోటుచేసుకున్నాయని కమిషన్ నివేదికలో ప్రస్తావించినట్లు తెలిసింది. బ్యారేజీల నిర్మాణం పూర్తయిన వెంటనే సమస్యలు గుర్తించినా బాగుచేయలేదని, నిర్వహణలో పూర్తి నిర్లక్ష్యం వహించారని, నిర్మాణం, నాణ్యత తనిఖీ, డిజైన్లు ఇలా అన్నింటిలోనూ వైఫల్యాలు జరిగాయని, ప్రతి సందర్భంలోనూ ఉన్నతస్థాయి జోక్యం ఉందని ఘోష్ కమిషన్ వివరించినట్లు సమాచారం. ముఖ్యమంత్రి కార్యాలయం కార్యదర్శిగా ఉంటూ కాళేశ్వరం పనులను పర్యవేక్షించిన స్మితా సభర్వాల్‌ను కమిషన్ తప్పుపట్టినట్లు సమాచారం. అప్పటి సీఎస్ సహా మరికొందరు ఐఏఎస్ అధికారుల పేర్లను కూడా కొన్ని అంశాల్లో ప్రస్తావించినట్లు తెలిసింది. సరైన ఇన్వెస్టిగేషన్స్ లేకుండానే బ్యారేజీల నిర్మాణ స్థలం ఎంపిక జరిగిందని, డిజైన్ల విషయంలో కూడా ఇంజినీర్లు ఒత్తిళ్లకు లోనయ్యారని పేర్కొన్నట్లు సమాచారం. ఈ విషయంలో నిర్మాణ సంస్థ ఎల్‌అండ్‌టీని కూడా తప్పుపట్టినట్లు తెలిసింది. పని పూర్తయినట్లు ఇచ్చిన ధ్రువీకరణ పత్రం, బ్యాంకు గ్యారంటీలు వెనక్కు ఇవ్వడం తదితర అంశాల్లో నిర్మాణ సంస్థతోపాటు అప్పటి ఈఎన్సీ(జనరల్) మురళీధర్‌ను కమిషన్ తప్పుపట్టినట్లు తెలుస్తోంది. కాళేశ్వరం



ఈఎన్సీగా పనిచేసిన నల్లా వెంకటేశ్వర్లుపైనా కమిషన్ తీవ్ర వ్యాఖ్యలు చేసినట్లు సమాచారం.

ఆర్థికాంశాలపై 'కాగ్' నివేదికలు, బ్యారేజీలు దెబ్బతినడంపై విజిలెన్స్, ఎన్డీఎస్ఏ ఇచ్చిన నివేదికల్లోని అంశాలను జస్టిస్ పీసీ ఘోష్ పలు సందర్భాల్లో ఉటంకించినట్లు తెలిసింది. సీకెంట్ పైల్ విధానాన్ని అమలు చేయడం, సరైన ఇన్వెస్టిగేషన్స్, భూభౌతిక పరీక్షలు చేయకపోవడంతో పలు సమస్యలు ఉత్పన్నమయ్యాయని, పియర్స్ పక్కకు జరగడానికి ఇది కూడా ఓ కారణమని నివేదించినట్లు సమాచారం. ఆర్థికపరమైన అంశాలను కూడా కమిషన్ సమగ్రంగా వివరించడంతోపాటు.. ఓ అండ్ ఎం, బ్యారేజీలకు నష్టం ఇలా అనేక అంశాల్లో తప్పులను ఎత్తిచూపినట్లు తెలిసింది. డిజైన్లలో ఉన్నతస్థాయి నుంచి వచ్చిన ఒత్తిళ్ల కారణంగా జరిగిన నష్టాన్ని పేర్కొనడంతోపాటు.. విచారణలో ఇంజినీర్లు చెప్పిన అంశాలను జత చేసినట్లు తెలిసింది. ప్రాజెక్టు అంచనాలు పెరగడంపై కాగ్ నివేదికలోని అంశాలను కూడా పొందుపరిచారని సమాచారం. పరిపాలనపరమైన నిర్లక్ష్యం, ఆర్థికపరమైన అంశాల్లో లోపాలు, సాంకేతిక వైఫల్యాలు, ప్రభుత్వంలోని ఉన్నతస్థాయి వ్యక్తుల జోక్యం గురించి వివరంగా నివేదించినట్లు తెలిసింది.

**కోల్‌కతా వెళ్లిన జస్టిస్ పీసీ ఘోష్**

కాళేశ్వరంలోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలపై న్యాయ విచారణ చేసిన జస్టిస్ పినాకి చంద్ర ఘోష్ శుక్రవారం ఆయన స్వస్థలం కోల్‌కతాకు వెళ్లిపోయారు. గురువారం విచారణ నివేదికను ఆయన నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జాకు అందజేసిన విషయం తెలిసిందే. గతేడాది మార్చి 14న బ్యారేజీల్లోని అవకతవకలపై విచారణకు ప్రభుత్వం న్యాయ విచారణ కమిషన్‌ను ఏర్పాటు చేసింది. కమిషన్ తుది గడువు జులై 31తో ముగిసింది.

**నివేదికపై చర్చకు 4న క్యాబినెట్ అత్యవసర భేటీ**

కాళేశ్వరంపై జస్టిస్ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికపై ఈ నెల నాలుగో తేదీన రాష్ట్ర మంత్రివర్గం చర్చించనుంది. ఇందుకోసం మంత్రివర్గ అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిర్ణయించారు. నివేదిక సుమారు 700 పేజీలు ఉండటంతో ముఖ్యాంశాలతో సారాంశాన్ని రూపొందించేందుకు త్రిసభ్య కమిటీని ఏర్పాటు చేశారు. నీటిపారుదలశాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా, సాధారణ పరిపాలన శాఖ (జీఏడీ) కార్యదర్శి రఘునందన్‌రావు, న్యాయశాఖ కార్యదర్శి ఆర్.తిరుపతిలతో కూడిన ఈ కమిటీ.. నివేదిక సారాంశాన్ని మంత్రివర్గ సమావేశానికి అందజేస్తుంది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు నేతృత్వంలో నీటిపారుదలశాఖ ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్, సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్‌లు.. శుక్రవారం జస్టిస్ ఘోష్ కమిషన్ నివేదికను ముఖ్యమంత్రికి, నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, సీఎం కార్యాలయ ముఖ్యకార్యదర్శి శేషాద్రి, కార్యదర్శి మాణిక్‌రాజ్ పాల్గొన్నారు.

## సుప్రీం తీర్పు నేపథ్యంలో ఉపఎన్నికలు ఖాయం

-మొదటిపేజీ తరువాయి

కావాలని ఆదేశించారు. సుప్రీంకోర్టును ఆశ్రయించడంతో పాటు బహిరంగ సభ నిర్వహించాలనే అభిప్రాయాన్ని కేసీఆర్ వ్యక్తం చేశారు. ఎర్రవల్లి నివాసంలో మూడు రోజులుగా ముఖ్య నేతలతో భేటీ నిర్వహిస్తున్న కేసీఆర్ శుక్రవారం కూడా సమావేశం కొనసాగించారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రులు హరీశ్‌రావు, జగదీశ్‌రెడ్డితో పాటు శుక్రవారం జరిగిన భేటీలో ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ కూడా పాల్గొన్నారు. రాజకీయ, విద్యా, ఉద్యోగ రంగాల్లో బీసీ రిజర్వేషన్ల పెంపుపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రచార ఆర్భాటాన్ని ప్రదర్శిస్తోందని కేసీఆర్ వ్యాఖ్యానించారు. 'బీసీ రిజర్వేషన్ల అంశంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి పెంచేలా పార్టీ కేడర్‌ను సన్నద్ధం చేయాలి. 8న కరీంనగర్‌లో సభ తర్వాత రాష్ట్రపతిని పార్టీ ప్రతినిధి బృందం కలిసి బీసీ రిజర్వేషన్ల కోసం విజ్ఞప్తి చేద్దాం'అని కేసీఆర్ సూచించారు. సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలు ఖాయమని కేసీఆర్ స్పష్టం చేశారు. ఉప ఎన్నికల సన్నద్ధతను ఇప్పటినుంచే ప్రారంభించాలని ఆదేశించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించేలా గట్టిగా కృషి చేయాలి. స్థానిక సంస్థల ఎన్నికలను ప్రభుత్వం ఎప్పుడు నిర్వహిస్తుందనే అంశంపై స్పష్టత లేదు. అయినా ఎన్నికల సన్నద్ధతకు పార్టీ నేతలు ఎక్కువ ప్రాధాన్యతను ఇవ్వాలి. స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత పార్టీ సంస్థాగత నిర్మాణంపై దృష్టి సారిద్దాం. ప్రభుత్వ విధానాలు, తెలంగాణకు జరిగే అన్యాయాలు, అసెంబ్లీ ఉప ఎన్నికలు, స్థానిక ఎన్నికల్లో పార్టీ యంత్రాంగం పూర్తి స్థాయిలో నిమగ్నమయ్యేలా కార్యాచరణ ఉంటుందని ఈ భేటీల్లో కేసీఆర్ ప్రకటించారు.

## కాంగ్రెస్ హయాంలోనే వైటీపీఎస్ పనుల్లో కదలిక

నల్గొండ



కాంగ్రెస్ హయాంలోనే యాదాద్రి థర్మల్ విద్యుత్కేంద్రం (వైటీపీఎస్) పనుల్లో కదలిక వచ్చిందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు. శుక్రవారం నల్గొండ జిల్లా దామరచర్ల మండలం వీర్లపాలెంలోని వైటీపీఎస్‌లో 800 మెగావాట్ల సామర్థ్యం కలిగిన మొదటి యూనిట్‌ను ఆయన ప్రారంభించి జాతికి అంకితం చేశారు. రూ.970 కోట్లతో నిర్మించనున్న ఇంటిగ్రేటెడ్ టౌన్‌షిప్ పనులకు శంకుస్థాపన చేశారు. సంస్థ నిర్వాహకులు ఏర్పాటుచేసిన వనమహోత్సవ కార్యక్రమంలో ప్రత్యేకంగా 'పచ్చగావి' పూలమొక్కను నాటారు. హైదరాబాద్ బేగంపేట విమానాశ్రయం నుంచి శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌లతో కలిసి ఆయన వైటీపీఎస్‌కు చేరుకున్నారు. వైటీపీఎస్, జెన్‌కో అధికారులు ప్రాజెక్టు విశేషాలను వారికి వివరించారు. అనంతరం సమావేశ మందిరంలో భట్టి మాట్లాడారు. "గత భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం వైటీపీఎస్ పనులకు సంబంధించి పర్యావరణ అనుమతులు పొందడంలో నిర్లక్ష్యం వహించింది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా అడుగడుగునా అడ్డంకులు సృష్టించారు. ప్లాంటులో ఒక్కరోజు పనులు నిలిచిపోతే రూ.లక్షల్లో నష్టం వస్తుంది.. అలాంటిది గత ప్రభుత్వ నిర్వాకం వల్ల రెండేళ్లు పనులు ఆగిపోయాయి. గత ప్రభుత్వ లోపాలను ఒక్కొక్కటిగా సరిదిద్దుతూ గత ఏడాది డిసెంబరులో సీఎం రేవంత్‌రెడ్డి చేతులమీదుగా రెండో యూనిట్‌ను, ఇప్పుడు మొదటి యూనిట్‌ను దిగ్విజయంగా ప్రారంభించాం. మిగిలిన 3, 4, 5 యూనిట్ల పనులను కూడా ఈ ఏడాది ఆఖరులోగా పూర్తిచేసేందుకు చర్యలు తీసుకుంటాం. వైటీపీఎస్‌లోని అధికారులు, సిబ్బందితోపాటు స్థానికులు, నిర్వాసితుల కోసం అత్యాధునిక ఆసుపత్రిని నిర్మిస్తాం. ప్లాంటు ఆవరణలో యంగ్‌ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్‌ను ఏర్పాటుచేస్తాం. పులిచింతల ప్రాజెక్టు కింద చిట్యాల ముంపు గ్రామ నిర్వాసితులకు ఉద్యోగాలు, పరిహారం అందజేస్తాం" అని భట్టి పేర్కొన్నారు. ఈ సందర్భంగా.. సీసీ రోడ్ల నిర్మాణాన్ని యుద్ధప్రాతిపదికన పూర్తిచేయాలని, భూసేకరణ ఉంటే నష్టపరిహారం వెంటనే చెల్లించాలని అధికారులను ఆదేశించారు. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ.. విష్ణుపురం డబుల్ రైల్వేలైన్‌కు సంబంధించి 93 కి.మీ. మేర పనులు పెండింగ్‌లో ఉన్నాయని, కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు ఆలస్యమవుతున్నాయని ఉప ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చారు. మంత్రి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ, రహదారుల పూర్తికి రూ.280 కోట్లు మంజూరుచేశామని త్వరలో పనులు మొదలుపెడతామన్నారు. రాష్ట్ర ఇంధనశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిత్తల్, ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీలు నెల్లికంటి సత్యం, శంకర్‌నాయక్, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ శరత్‌చంద్ర పవార్, జెన్‌కో, వైటీపీఎస్ అధికారులు పాల్గొన్నారు.

**నిర్వాసితులకు భరోసా..**

వైటీపీఎస్ కోసం భూములిచ్చిన పలువురి వారసులకు ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్‌చేస్తూ దామరచర్ల, వీర్లపాలెం, తాళ్లవీరప్పగూడెం, దుబ్బతండా గ్రామాల నిర్వాసితులు ప్లాంటులో నిరసన వ్యక్తంచేశారు. మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర్‌రాజు వారికి సర్దిచెప్పేందుకు ప్రయత్నించినప్పటికీ.. మంత్రులను కలిసి సమస్యలను విన్నవిస్తామని పట్టుబట్టడంతో ఉప ముఖ్యమంత్రి, మంత్రులు నిర్వాసితులతో అక్కడే మాట్లాడారు. ఆగస్టు 15లోగా అర్హులైనవారికి ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇవ్వడంతో నిర్వాసితులు శాంతించారు.

# కష్టం మీది... అధికారం మాది!

-మొదటిపేజీ తరువాయి

పాల్గొని ప్రసంగించారు. ప్రస్తుతం సమాజంలో పత్రికల పాత్ర, జర్నలిస్టులుగా కొందరు వ్యవహరిస్తున్న తీరుపై ఆయన ఘాటు వ్యాఖ్యలు చేశారు.

**రాజకీయ నేతల్లాగే జర్నలిస్టుల విశ్వసనీయత తగ్గుతోంది**

ప్రస్తుతం సమాజంలో మీడియా సంస్థలు విశ్వసనీయతని కోల్పోయే పరిస్థితి ఏర్పడిందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. 'జర్నలిస్టు అనే పదానికి అర్థం లేకుండా పోతోంది. అక్షరాలు రానివారు కూడా జర్నలిస్టు ముసుగు వేసుకుని సోషల్ మీడియా పేరుతో తిరుగుతున్నారు. ఒకప్పుడు జర్నలిస్టు అంటే నిబద్ధత ఉండేది. ఇప్పుడు ఆవారాగాళ్లు, తిట్లు వచ్చేవాళ్లు జర్నలిస్టు అనే ముసుగు తొడుక్కొని వస్తున్నారు. ప్రెస్‌మీట్లలో మూడు గంటల ముందే వచ్చి ముందు కూర్చుంటారు.

ఇంకా నమస్కారం పెట్టడం లేదేంటని గుడ్లురుమి చూస్తారు. అలాంటి వాళ్లను కిందకు దిగి కొట్టాలనిపిస్తుంది. జర్నలిజంలో ఇవాళ వింత పోకడలు వచ్చాయి. వాటికి రాజకీయ పార్టీలు తోడయ్యాయి. రాజకీయ నాయకుల తరహాలోనే జర్నలిస్టుల విశ్వసనీయత కూడా వేగంగా సన్నగిల్లుతోంది. నిజమైన జర్నలిస్టులను, జర్నలిస్టుల ముసుగు తొడుక్కున్న వారిని వేరు చేయాల్సిన అవసరం ఉంది'అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

**కమ్యూనిస్టులు ఉప్పులాంటివారు**

'కమ్యూనిస్టులు ఉప్పు లాంటివారు.. ఉప్పు లేని వంట రుచి ఉండదు. అలాగే ప్రజా సమస్యలపై పోరాటంలో ఎర్రజెండా కని పించినప్పుడే ఆ సమస్యల పరిష్కారం జరుగుతుందని ప్రజలు భావిస్తారు. అబద్ధాల ప్రాతిపదికన జరిగే నిర్మాణం కూలిపోతుందని నమ్మే వ్యక్తిని నేను. నిజం చెప్పకపోయినా, అబద్ధం మాత్రం చెప్పను. కమ్యూనిస్టులను నమ్మించి మోసం చేశారు ఇప్పటి వరకు. నాకు కమ్యూనిస్టుల పట్ల అపార గౌరవం ఉంది. ఎంపీగా గెలిచినప్పుడు పార్టీ కార్యాలయాన్ని మల్లు స్వరాజ్యంను ముఖ్య అతిథిగా ఆహ్వానించి ప్రారంభించాను. ప్రభుత్వ ప్రకటనల్లో నవ తెలంగాణ పత్రికకు ఇతర ప్రధాన పత్రికలతో సమానంగా ప్రాధాన్యతనిస్తాం. నవ తెలంగాణలో ప్రజా సమస్యలపై వచ్చే వార్తల పరిష్కారానికి కృషి చేస్తాం'అని సీఎం తెలిపారు.

**కమ్యూనిస్టుల ఆశయాలను కాంగ్రెస్ సాకారం చేస్తోంది: మంత్రి పొంగులేటి**

కమ్యూనిస్టులు పేదల పక్షాన నిలిచి ప్రభుత్వం చేసే తప్పులను ప్రశ్నిస్తుంటారని, నిత్యం పేదలకు అండగా ఉంటారని సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. కమ్యూనిస్టుల పోరాటాలలో నిజాయితీని గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం పేదలకు కనీస అవసరాలైన కూడు, గూడు, గుడ్డ అందించేందుకు పని చేస్తోందని తెలిపారు. తాము పత్రికా స్వేచ్ఛను గౌరవిస్తున్నామని చెప్పారు. గులాబీ రంగు వేసుకున్న కొన్ని పత్రికలు సీఎం రేవంత్‌రెడ్డితోపాటు అధికారులు, అధికార పార్టీ ప్రజా ప్రతినిధులపై అసంబద్ధంగా వార్తలను ప్రచురించినా సానుకూల దృక్పథంతోనే ముందుకు పోతున్నట్లు పేర్కొన్నారు.

సీపీఎం నేత తమ్మినేని వీరభద్రం మాట్లాడుతూ.. అమెరికాకు భయపడి ఆపరేషన్ సిందూర్ గురించి మాట్లాడడానికి భయపడుతున్న మోదీని వెనుకేసు కొచ్చే స్థితిలో దేశంలోని మీడియా ఉందని ధ్వజమెత్తారు. ఈ సమావేశంలో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, సమాచార శాఖ ప్రత్యేక కమిషనర్ సీహెచ్. ప్రియాంక, పార్టీ నేతలు బి.వి. రాఘవులు, రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# గొర్రెల స్కామ్ రూ.1,000 కోట్లపైనే!



-మొదటిపేజీ తరువాయి

ఓఎస్డీగా ఉన్న జి.కల్యాణ్‌కుమార్, కొందరు వినియోగదా రులు, మరో మధ్యవర్తి ఇంట్లో ఈ సోదాలు చేసినట్టు పేర్కొన్నారు. సోదాల్లో భాగంగా 200 డమ్మీ, మ్యూల్ అకౌంట్లకు చెందిన బ్యాంక్ డాక్యుమెంట్లు, చెక్, పాస్ బుక్స్, డెబిట్ కార్డులు, 31 మొబైల్ ఫోన్లు, 20కి పైగా సిమ్ కార్డులను స్వాధీనంచేసు కున్నట్టు తెలిపారు. ఈ అకౌంట్ల ద్వారా ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్స్‌కు జరి గిన లావాదేవీల లింకులను కూడా ఈడీ అధికారులు గుర్తించారు. గొర్రెల పంపిణీ పథ కంలో కొల్లగొట్టిన కోట్ల రూపాయలను దారి మళ్లించేందుకు బెట్టింగ్ యాప్స్‌ను ఉప యోగించినట్టు ఈడీ ఆధారాలు సేకరించింది.

**రూ.2.1 కోట్లతో మొదలై.. రూ.వందల కోట్లకు**

గొర్రెల పెంపకం, అభివృద్ధి పథకం (షీప్ రియరింగ్ డెవలప్‌మెంట్ స్కీం%-%ఎస్ఆర్‌డీఎస్) కేసు ఆది నుంచి కీలక మలుపులు తిరుగుతోంది. తమ వద్ద కొనుగోలు చేసిన గొర్రెల యూనిట్లకు సంబంధించి రూ.2.1 కోట్ల డబ్బు తమకు ఇవ్వకుండా పశుసంవర్ధకశాఖ అసిస్టెంట్ డైరెక్టర్లు అక్రమంగా ఇతర అకౌంట్లకు మళ్లించారని కొందరు గొర్రెల విక్రేతలు ఇచ్చిన ఫిర్యాదుతో తొలుత ఈ కుంభకోణం వెలుగులోకి వచ్చింది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తలసాని శ్రీనివాస్‌యాదవ్‌కు ఓఎస్డీగా ఉన్న జి.కల్యాణ్‌కుమార్ పశుసంవర్ధక శాఖ కార్యాలయంలోని కొన్ని రికార్డులను ధ్వంసం చేసి తీసుకెళ్లాడు. ఈ రెండు కేసుల ఆధారంగా ఏసీబీ అధికారులు కేసు నమోదు చేసిన దర్యాప్తు ప్రారంభించారు. కల్యాణ్‌కుమార్ సహా ఫిష్ అండ్ గోట్స్ డెవలప్‌మెంట్ ఫెడరేషన్ మాజీ సీఈఓ రాంచందర్‌నాయక్, మాజీ అసిస్టెంట్ డైరెక్టర్లు రవికుమార్, కేశవసాయి, శ్రీనివాస్‌రావు, బ్రోకర్లు సహా మొత్తం17 మందిని ఏసీబీ అరెస్ట్ చేసింది.

ఏసీబీ కేసు ఆధారంగా మనీలాండరింగ్ కోణంలో దర్యాప్తు ప్రారంభించిన ఈడీ అధికారులు పీఎంఎల్‌ఏ (ప్రివెన్షన్ ఆఫ్ మనీ లాండరింగ్ యాక్ట్%-%2002) కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ముమ్మరం చేశారు. ఈ కుంభకోణంలో తొలుత రూ.2.1 కోట్ల మేర అవినీతి బహిర్గతమైంది. ఆ తర్వాత కాగ్ ఇచ్చిన నివేదికతో రూ.253.93 కోట్లకు ఈ కుంభకోణం చేరింది. తాజాగా ఈడీ అధికారుల సోదాల్లో లభించిన ఆధారాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల్లో కలిపి మొత్తం రూ.వెయ్యికోట్లకుపైనే అవినీతి జరిగినట్టు వెలుగులోకి వచ్చింది.

గొర్రెల పంపిణీ చేయకుండానే..నిధులు పంచుకుతిన్నారు

గొర్రెల పంపిణీ పథకంలో 'నీకిది నాకది'(కిక్‌బ్యాక్) తరహాలో ప్రభుత్వ, ప్రైవేటు వ్యక్తులు, సంస్థల ఖాతాల్లోకి భారీగా నిధులు మళ్లించినట్టు ఈడీ ఆధారాలు సేకరించింది. ప్యాసింజర్ వాహనాలు, నాన్ ట్రాన్స్‌పోర్ట్ వాహనాలు సహా నకిలీ రిజిస్ట్రేషన్ నంబర్లతో బిల్లులు, గొర్రెల యూనిట్లకు డూప్లికేట్ ట్యాగ్‌లు, మృతి చెందిన వారి పేర్లతో యూనిట్లు కేటాయించడం వంటి అక్రమాలను గుర్తించింది. గొర్రెల స్కీమ్ నిధులు డిపాజిట్ అయిన లబ్ధిదారుల్లో చాలామంది ఈ పథకం ప్రారంభానికి ముందు గొర్రెల వ్యాపారంలో లేరని ఈడీ అధికారులు నిర్ధారించారు. ఎటువంటి కొనుగోలు, అమ్మకాలు జరగలేదని గుర్తించారు. కేవలం కాగితాలపైనే గొర్రెల కొనుగోలు, నకిలీ వాహనాలు, లబ్ధిదారుల పేర్లతో ప్రభుత్వ నిధులను నకిలీ సరఫరాదారుల ఖాతాల్లోకి మళ్లించారని తేల్చారు.

నకిలీ సరఫరాదారులకు చెల్లింపులు, గొర్రెలను మళ్లీమళ్లీ చూపించి ప్రభుత్వ నిధులను కొల్లగొట్టి భారీ అక్రమాలకు తెర తీసినట్టు ఈడీ అధికారులు ఆధారాలు సేకరించారు. లబ్ధిదారుల వివరాలు సరిగ్గా నిర్వహించకపోవడం, రవాణా వాహనాల బిల్లు, చెల్లింపుల రికార్డులు, ఇన్‌వాయిస్‌లు సరిగ్గా లేని రికార్డులను ఈడీ స్వాధీనం చేసుకుంది.

**తాజా సోదాల్లో కీలక ఆధారాలు**

కేసు దర్యాప్తులో భాగంగా ఈడీ అధికారులు బుధవారం దిల్‌సుఖ్‌నగర్‌లోని జి.కల్యాణ్‌కుమార్ ఇంటితోపాటు రాంచందర్‌నాయక్, రవికుమార్, కేశవసాయి, శ్రీనివాస్‌రావు, లోలోనా ది లైవ్ కాంట్రాక్ట్ సంస్థ యజమానులు మొయిద్దీన్, ఇక్రముద్దీన్ ఇళ్లు, ఆఫీసులు సహా మొత్తం 8 ప్రాంతాల్లో తనిఖీలు చేపట్టారు. ఈ వ్యవహారంలో కీలక సూత్రధారి అయిన కల్యాణ్‌కుమార్ ఇంట్లో పలు కీలక ఆధారాలు ఈడీ అధికారులు గుర్తించారు. డమ్మీ, మ్యూల్ అకౌంట్లకు చెందిన బ్యాంక్ డాక్యుమెంట్లు, చెక్, పాస్‌బుక్స్, డెబిట్ కార్డులు స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు బుధ, గురువారాల్లో కల్యాణ్‌కుమార్‌తోపాటు మరో ఇద్దరిని బషీర్‌బాగ్‌లోని ఈడీ కార్యాలయానికి పిలిపించిన అధికారులు.. వారిని వేర్వేరుగా విచారించారు. కల్యాణ్‌కుమార్ అరెస్టుకు ఈడీ అధికారులు చర్యలు ప్రారంభించినట్టు తెలిసింది.

**బెట్టింగ్‌యాప్ వ్యవహారంతో కొత్త మలుపు**

ఇప్పటి వరకు గొర్రెల కొనుగోళ్లలో అక్రమాలు..గొర్రెల పంపిణీ పేరిట లబ్ధిదారులకు చేరకుండానే నిధుల మళ్లింపునకు పరిమితమైన ఈ కుంభకోణంలో ఈడీ తాజా తనిఖీలతో బెట్టింగ్‌యాప్‌ల లింక్ బయటపడింది. గొర్రెల కొనుగోలు కుంభకోణం నిధుల మళ్లింపునకు వాడిన డమ్మీ, మ్యూల్ అకౌంట్లకు చెందిన బ్యాంక్ డాక్యుమెంట్లు, చెక్, పాస్‌బుక్స్, డెబిట్ కార్డులు ఓ ఆన్‌లైన్ బెట్టింగ్‌యాప్‌తో లింక్ అయినట్టు అధికారులు గుర్తించారు. గొర్రెల కొనుగోలు డబ్బును విదేశాలకు చేర్చేందుకు లేదంటే దారి మళ్లించేందుకు ఈ బెట్టింగ్ యాప్స్‌ను వాడుకున్నారా? అన్న కోణంలో ఈడీ అధికారులు దర్యాప్తు ముమ్మరం చేశారు.

# అణుబాంబు లాంటి ఆధారాలున్నాయ్

**దిల్లీ**

కేంద్ర ఎన్నికల సంఘం(ఈసీ)పై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మరోసారి విరుచుకుపడ్డారు. భాజపా కోసం ఈసీ 'ఓటు చోరీ' చేస్తోందని నిరూపించడానికి తమ వద్ద 'అణు బాంబు' లాంటి ఆధారాలున్నాయని శుక్రవారం పేర్కొన్నారు. దాన్ని పేల్చినప్పుడు ఈసీకి తలదాచుకోవడానికి దేశంలో స్థానం ఉండబోదని ఎద్దేవాచేశారు. "ఇది రాజద్రోహం కంటే తక్కువేమీ కాదు. మీరు పదవీ విరమణ చేసి ఉండవచ్చు. మరెక్కడైనా ఉండవచ్చు. మేం మిమ్మల్ని కనుగొంటాం" అని రాహుల్ హెచ్చరించారు. బిహార్‌లో ఓటర్ల ముసాయిదా జాబితాను ఈసీ విడుదల చేసిన రోజే రాహుల్ ఈ వ్యాఖ్యలు చేయడం తీవ్ర దుమారం రేపుతోంది. "నేను దీన్ని తేలిగ్గా చెప్పడం లేదు. మా వద్ద వంద శాతం ఆధారాలున్నాయి. మేం వీటిని వెల్లడించిన వెంటనే భాజపా కోసం ఈసీ ఓట్ల చోరీ చేస్తోందన్న విషయం దేశ ప్రజలందరికీ అవగతమవుతుంది. 2023 మధ్యప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల సమయం నుంచి అవకతవకలు జరిగాయని కాంగ్రెస్‌కు అనుమానం ఉంది. ఆ తర్వాత గతేడాది జరిగిన లోక్‌సభ ఎన్నికలు, మహారాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో ఇదే పునరావృతమైంది. ఓటర్ల జాబితాల సవరణ జరిగి కోట్లాదిమంది కొత్త ఓటర్లు నమోదు అయ్యారు. పూర్తి సమాచారం తెలుసుకోవడానికి ప్రయత్నిస్తే ఈసీ నుంచి సహకారం అందలేదు. ఆరు నెలలు సొంత దర్యాప్తు అనంతరం 100% సాక్ష్యాలు సేకరించి ఓ 'అణు బాంబు' తయారుచేశాం. దాన్ని పేల్చిన రోజు ఈసీకి దేశంలో చోటు ఉండదు" అని రాహుల్ వ్యాఖ్యానించారు. రాహుల్ భారత్ వ్యతిరేక భాషను ఉపయోగించి ఎన్నికల సంస్థను కించపరిచారని కేంద్రమంత్రి కిరణ్ రిజిజు పేర్కొన్నారు.

**అవి బాధ్యతారహిత వ్యాఖ్యలు: ఈసీ**

రాహుల్ వ్యాఖ్యలను ఈసీ కొట్టిపారేసింది. ఆయన ఆరోపణలు బాధ్యతారహితమైనవని, విచారకరమైనవని పేర్కొంది. ఆధారాలు లేని వ్యాఖ్యలను పట్టించుకోవద్దని సంస్థలోని అధికారులకు ఈసీ సూచించింది. బాంబులా విస్ఫోటమవ్వడానికి బదులు నీరులా ప్రవహించండంటూ రాహుల్‌పై భాజపా విమర్శలు గుప్పించింది. ఒకవేళ మీరు బాంబు పేల్చితే మేం రాజ్యాంగాన్ని కాపాడతామని దీటుగా సమాధానమిచ్చింది.

# 25 శాతం సుంకాలు ఇక అధికారికం

**వాషింగ్టన్/న్యూఢిల్లీ**

తంపులమారి ట్రంప్ అన్నంత పనీ చేశారు. భారత్‌పై తాజాగా ప్రకటించిన 25 శాతం సుంకాలపై అమెరికా అధ్యక్షుడు అధికారిక ముద్ర వేశారు. ఈ మేరకు ఉత్తర్వులపై గురువారం సంతకం చేశారు. అంతేగాక పదుల కొద్దీ దేశాలపై కూడా సుంకాల కొరడా ఝుళిపించారు. తద్వారా అంతర్జాతీయంగా మరోసారి వాణిజ్య కల్లోలానికి తెర తీశారు. తాజా జాబితాలో లేని దేశాలకు 10 శాతం టారిఫ్ వర్తిస్తుందని ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. అత్యధికంగా సిరియాపై 41 శాతం, పలు దేశాలపై అత్యల్పంగా 10 శాతం టారిఫ్‌లు వడ్డించారు. ఇవి ఆగస్టు 7 నుంచి అమల్లోకి రానున్నాయి. అయితే పాకిస్తాన్‌పై మాత్రం టారిఫ్‌లను 29 నుంచి 19 శాతానికి తగ్గించడం విశేషం. తాజాగా టారిఫ్‌లు విధించిన జాబితాలో 69 దేశాలున్నాయి. మరిన్ని దేశాలు తమతో చర్చలు జరుపుతున్నా, వాటి ప్రతిపాదనలు పరస్పర వర్తక లోటును పూడ్చేలా లేవంటూ ట్రంప్ పెదవి విరిచారు. ఈ నేపథ్యంలో త్వరలో మరిన్ని టారిఫ్ పెంపుదలలు ఉంటాయని వైట్‌హౌస్ ఉన్నతాధికారి ఒకరు చెప్పారు. దీనిపై అధ్యక్షుడే ప్రకటన చేస్తారన్నారు. ఉత్తర అమెరికా వర్తక ఒప్పందం కింద అమెరికాలోకి ప్రవేశించే కెనడా, మెక్సికో ఉత్పత్తులకు సుంకాల బాదుడు నుంచి మినహాయింపు ఇచ్చారు. అయితే అమెరికాలోకి ఫెంటానిల్ భారీ అక్రమ రవాణాను అడ్డుకోవడంలో కెనడా విఫలమవుతోందని వైట్‌హౌస్ ఆక్షేపించింది. ఈ నేపథ్యంలో దానికి సంబంధించిన ఉత్పత్తులపై టారిఫ్‌లను 25 నుంచి 35 శాతానికి పెంచుతున్నట్టు ప్రకటించింది. మెక్సికోకు మాత్రం పలు ఉత్పత్తులపై



విధించిన 30 శాతం టారిఫ్‌లను సంప్రదింపులకు వీలుగా 90 రోజుల గడువిచ్చారు. అయితే ఆటోయేతర, లోహేతర వస్తువులకు మాత్రం గడువు ఇవ్వలేదు. మెక్సికో నుంచి ఉక్కు, అల్యూమినియం, రాగిపై 50 శాతం టారిఫ్‌లు, ఆటో ఉత్పత్తులపై 25 శాతం తప్పవని వైట్‌హౌస్ స్పష్టం చేసింది. ట్రంప్ కొద్ది నెలల క్రితం ప్రపంచ దేశాలపై ప్రకటించిన టారిఫ్‌లు ఆగస్టు 1 నుంచే అమల్లోకి రావడం తెలిసిందే. భారత ఆర్థిక వ్యవస్థ మృతప్రాయమైనది అంటూ బుధవారం ట్రంప్ వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం తెలిసిందే. మన ఎగుమతులపై 25 శాతం టారిఫ్‌లు విధిస్తున్నట్టు తాజా ఉత్తర్వుల్లో ఆయన పునరుద్ఘాటించారు. రష్యా నుంచి భారీగా చమురు, ఆయుధాలు కొనుగోలు చేస్తున్నందుకు ప్రకటించిన పెనాల్టీ శాతాన్ని మాత్రం తాజా ఉత్తర్వుల్లో వెల్లడించలేదు. వ్యవసాయ రంగానికి సంబంధించిన పలు అంశాల్లో అమెరికా ప్రమేయాన్ని అంగీకరించేందుకు భారత్ ఇప్పటికే ససేమిరా అనడం తెలిసిందే. అమెరికాపై భారత్ సుంకాలు దారుణంగా ఉన్నాయంటూ ట్రంప్ ఇటీవలే విమర్శించడం, దేశ ప్రయోజనాలను అన్ని రకాలుగా కాపాడతామని కేంద్రం ప్రకటించడం తెలిసిందే. ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై ఇరు దేశాల నడుమ చర్చలు కొనసాగుతుండగానే బుధవారం ట్రంప్ 25 శాతం సుంకాలు బాదారు. ఇక అమెరికాకు ఎగుమతులపై 15 శాతం టారిఫ్‌లకు దక్షిణ కొరియా ఇప్పటికే అంగీకరించింది. వాటిపై 25 శాతం బాదుడు తప్పదంటూ ట్రంప్ తొలుత హెచ్చరించారు. దాంతో ఆయన నిర్ణయించే అమెరికా ప్రాజెక్టుల్లో 350 బిలియన్ల మేరకు పెట్టుబడికి ఒప్పుకుంది. ఇక అతి పెద్ద ఆర్థిక వ్యవస్థల్లో ఒకటైన చైనాపై టారిఫ్‌లను ట్రంప్ ఏ మేరకు నిర్ణయిస్తారన్నది ఆసక్తికరంగా మారింది. ఆగస్టు 12 నాటికి ఒప్పందం కుదుర్చుకోవాల్సిందిగా ఆ దేశానికి ఆయన ఇప్పటికే అల్టిమేటమివ్వడం తెలిసిందే. ఇరు దేశాల నడుమ పలు అంశాలపై వర్తక విభేదాలు కొనసాగుతున్నాయి.

**దేశ ప్రయోజనాలు కాపాడతాం: కేంద్రం**

ట్రంప్ వ్యాఖ్యలు, తాజా ఉత్తర్వులపై కేంద్రం ఆచితూచి స్పందించింది. "ద్వైపాక్షిక వాణిజ్య భాగస్వామ్యం అనేక ఆటుపోట్లను ఎదుర్కొని నిలిచింది. ఇరు దేశాలు విశ్వసించే ఎజెండాకు కట్టుబడి ఉన్నాం. ఈ బంధం సజావుగా సాగుతుందని విశ్వసిస్తున్నాం" అని విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైస్వాల్ పేర్కొన్నారు. రష్యా నుంచి చమురు కొనుగోళ్లకు ప్రతీకారంగా జరిమానా విధిస్తామన్న ట్రంప్ ప్రకటనను మీడియా ప్రస్తావించగా ఈ విషయంలో జాతి ప్రయోజనాలకు అనుగుణంగా మాత్రమే నిర్ణయాలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

# బయటపడుతున్న ధర్మస్థలి పాపాలు



**బెంగళూరు :** ఒక్కడు. ఎస్ ఒకే ఒక్కడు. పాపభీతితో నోరువిప్పాడు. ప్రాణభయంతోనే ఆ పనిచేశానంటున్నాడు. లెక్కలేనన్ని శవాలను అతనే పూడ్చేశాడు. అనాథశవాలు కాదు. రాబందుల్లాంటి మనుషులు రాక్షసంగా పీక్కుతిన్న శవాలు. స్కూలుకెళ్లే పిల్లలు, ఒంటరి మహిళలు, నోరెత్తలేని పేదలు.. ఇలా వందలమంది శవాలు. ఒంటిమీద నూలుపోగులేని మృతదేహాలు. ధర్మస్థల మట్టిలో వాటి అవశేషాలకోసం అన్వేషణ మొదలైంది. నా చేతులతోనే వందలశవాలను ధర్మస్థలలో చాలాచోట్ల పూడ్చేశానంటూ వాంగ్మూలమిచ్చాడో వ్యక్తి. 1995 నుంచి 2014 డిసెంబరు వరకూ ధర్మస్థలలోని దేవాలయంలో పనిచేసిన ఒకప్పటి పారిశుధ్య కార్మికుడి వాంగ్మూలం ఇప్పుడు కర్నాటకని షేక్‌చేస్తోంది. సంచలనం కోసం చెప్పలేదతను. ఆధారాలు చూపిస్తానంటున్నాడు. ఎవరు చేశారో చెబుతానంటున్నాడు. ఎవరూ నమ్మరేమోనని తాను పూడ్చిన ఓ శవం ఎముకలను ఫొటోలు తీసి చూపించాడు. తనను ఎవరైనా చంపేసినా నిజం బయటికి రావాలని తనకు తెలిసిందంతా సీల్డ్ కవర్‌లో పెట్టి సుప్రీంకోర్టు న్యాయవాదికి ఇచ్చాడు. లైడిటెక్టర్ పరీక్షకైనా రెడీ అంటున్నాడు. తాను పూడ్చేసిన మృతదేహాల్లో 12నుంచి 15ఏళ్ల అమ్మాయిలతో పాటు మహిళలు, మగవారు కూడా ఉన్నారని ఆనవాళ్లు చెబుతున్నాడు. తీవ్ర గాయాలు, యాసిడ్‌తో కాల్చేసిన మృతదేహాలను అతను పూడ్చేవాడు. లేదంటే చంపేస్తామని పని పురమాయించినవారు బెదిరించే వారు. తమ మాట వినకుంటే కుటుంబాన్ని చంపేస్తామని బెదిరించారంటున్నాడు ఆ సాక్షి.మృతదేహాలు పూడ్చేసి సాక్ష్యాలు లేకుండా చేయడంలో నిందితులకు సహకరించిన ఆ పారిశుధ్య కార్మికుడే ఇప్పుడీ కేసులో కీలక సాక్షి. 2014లో అతని కుటుంబానికి చెందిన ఒక అమ్మాయిని కూడా కొందరు వేధించటంతో కుటుంబంతో సహా రాత్రికిరాత్రి వేరేచోటికి పారిపోయాడు. పాపభీతి వెంటాడిందో ఏమో.. ఆ మృతదేహాలు గుర్తుకొచ్చి నిద్రలేని రాత్రులెన్నో గడిపాడేమో. మౌనంగా ఉండటానికి మనసు ఒప్పుకోవడం లేదంటూ బయటికొచ్చాడు. దిక్కులేని శవాల్లో పూడ్చేసిన ఆ మృతదేహాలకు అంత్యక్రియలు జరిగితే తన అపరాధ భావం కాస్తయినా తగ్గి వారి ఆత్మకు శాంతి కలుగుతుందని భావిస్తున్నాడు. నిందితులెంతో పలుకుబడి ఉన్నవారని, వ్యతిరేకించేవారిని చంపేస్తారని సంచలన స్టేట్మెంట్ ఇస్తున్నాడు. ఈ సంచలనాన్ని బయటపెట్టిన వ్యక్తి వివరాలను రహస్యంగా ఉంచారు. ఇప్పుడంతా అతన్ని భీమా అని పిలుచుకుంటున్నారు. రహస్య ప్రదేశంలో ఉంచి, పేరు, రూపం ఇతర వివరాలు బయటికి రాకుండా చూసుకుం టున్నారు. విచారణ కోసం నలుగురు ఐపీఎస్‌ల ఆధ్వర్యంలో ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేసింది కర్ణాటక ప్రభుత్వం. సిట్ ఐదుగంటలపాటు భీమాను విచారించింది. అతను చెప్పిన 13 ప్రదేశాలలో అధికారయంత్రాంగం తవ్వకాలు మొదలుపెట్టింది. కూలీలు, చిన్న యంత్రాలు, జాగిలాల సాయంతో ధర్మస్థల పరిసరాల్లో మృతదేహాల కోసం తవ్వకాలు ప్రారంభమయ్యాయి. భారీ భద్రత మధ్య నాలుగురోజులుగా తవ్వకాలు కొనసాగుతున్నాయి. మొదట తవ్విన ఐదుచోట్ల ఎలాంటి అవశేషాలు లభించలేదు. కానీ ఆరో ప్రదేశంలో 15 మానవ ఎముకలు, కొన్ని లోదుస్తులు లభ్యమయ్యాయి. అవి ఇద్దరు మహిళలవని ప్రాథమికంగా అంచనావేస్తున్నారు. ఫోరెన్సిక్ పరీక్షల కోసం ల్యాబ్‌కు పంపించారు

# ఎఫ్ 35 విమానాల కొనుగోళ్లకు బ్రేక్

**న్యూఢిల్లీ :** భారత్‌పై అమెరికా అధ్యక్షులు డొనాల్డ్ ట్రంప్ టారిఫ్‌ల పిడుగు వేశారు. పాతిక శాతం సుంకాలను విధిస్తున్నట్లు ప్రకటించారు. దీనికి అనేక కారణాలు చెబుతున్నా.. అక్కసుతోనే ఈ టారిఫ్‌లు వేశారన్నది సుస్పష్టం. బ్రిక్స్‌లో భాగమైనందుకు, రష్యా ఆయిల్ కొంటున్నందుకు, తమ వస్తువులపై ఎక్కువ పన్నులు వేస్తున్నందుకు ఇలా అనేక విషయాలను మనసులో పెట్టుకుని ట్రంప్ భారత్‌పై పిడుగులాంటి టారిఫ్‌ను సంధించారు. ఇది ప్యూర్ మైండ్‌గేమ్‌తో తీసుకున్న డెసిషన్. దీంతో భారత్‌లో పొలిటికల్ దుమారం కూడా చెలరేగింది. ఈ క్రమంలోనే వాణిజ్య ఒప్పందం గురించి భారత్-అమెరికా మధ్య చర్చలు జరుగుతున్నాయి. అయితే, ఈలోగా, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారతదేశంపై 25 శాతం సుంకాలు విధిస్తున్నట్లు ప్రకటించారు. ఆగస్టు 7 నుండి ఈ సుంకాలు అమలులోకి రానున్నాయి. ఈ నేపథ్యంలోనే భారతదేశం కీలక నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. నివేదిక ప్రకారం, అమెరికాకు ఈ-35 యుద్ధ విమానాలను కొనుగోలు చేయడానికి భారత్ నిరాకరించింది. అమెరికన్ ఉత్పత్తుల కొనుగోలును వేగవంతం చేయాలని భారత ప్రభుత్వం ఆలోచిస్తున్నప్పటికీ, అమెరికా నుండి అదనపు రక్షణ ఉత్పత్తులను కొనుగోలు చేసే అవకాశం లేదని అధికారులను ఉటంకిస్తూ బ్లూమ్‌బెర్గ్ తన కథనంలో పేర్కొంది. బ్లూమ్‌బెర్గ్ విడుదల చేసిన నివేదిక ప్రకారం, ఈ-35 స్టీల్త్ ఫైటర్ ఎయిర్‌క్రాఫ్ట్ కొనుగోలుపై ఆసక్తి లేదని భారత్ అమెరికాకు తెలియజేసిందని పేర్కొంది. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఫిబ్రవరి 2025లో అమెరికాను సందర్శించారు. వైట్ హౌస్‌లో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను కలిశారు. ఈ సందర్భంగా, ట్రంప్ భారతదేశానికి ఈ-35 యుద్ధ విమానాలను విక్రయించడానికి ముందుకొచ్చారు.

## బిహార్‌లో తగ్గిన ఓటర్లు 65 లక్షలు



**పట్నా**

బిహార్ శాసనసభ ఎన్నికలకు సంబంధించి ఓటర్ల జాబితా ముసాయిదాను ఎన్నికల సంఘం శుక్రవారం ప్రచురించింది. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) పూర్తవటంతో దీనిని వెలువరించింది. జాబితా నుంచి 65 లక్షల మందిని తొలగించడంతో ఓటర్ల సంఖ్య 7.93 కోట్ల నుంచి 7.28 కోట్లకు తగ్గింది. ఇంటింటికీ వెళ్లి సిబ్బంది ఇచ్చిన దరఖాస్తులను నింపి తగిన పత్రాలతో సమర్పించనందుకు పట్నాలో అత్యధికంగా 3.95 లక్షల మంది ఓటర్లను జాబితా నుంచి తొలగించారు. మధుబనిలో 3.52 లక్షలు, తూర్పు చంపారణ్‌లో 3.16 లక్షలు, గోపాల్‌గంజ్‌లో 3.10 లక్షల ఓటర్లను తీసివేశారు. 38 జిల్లాల ముసాయిదాలను ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచారు. అభ్యంతరాలు తెలిపేందుకు సెప్టెంబరు 1 వరకు ఈసీ గడువిచ్చింది. అర్హుల పేర్లను జాబితాలో చేర్చడానికి, అనర్హులను తొలగించడానికి పౌరులు, రాజకీయ పార్టీలు ఆలోగా ప్రతిపాదనలు చేయొచ్చని తెలిపింది. సవరణకు ముందు విదేశీ ఓటర్లు ఎంతమంది ఉన్నారు, తాజా జాబితాలో వారిని ఉంచారా లేదా అనేది తెలపాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది.

## పార్లమెంట్‌లో ఆగని రగడ



**న్యూఢిల్లీ**

బిహార్‌లో ఎన్నికల సంఘం చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ(ఎస్ఐఆర్)పై పార్లమెంట్‌లో ప్రతిపక్షాలు పదో రోజు సైతం యథావిధిగా ఆందోళన కొనసాగించాయి. దీనిపై వెంటనే చర్చ చేపట్టాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం ఉభయసభల్లో నిరసనలు, నినాదాలతో హోరెత్తించాయి. దీంతో లోక్‌సభ, రాజ్యసభ పలుమార్లు వాయిదా పడ్డాయి. శాంతించాలని, సభా కార్యకలాపాలకు సహకరించాలని పదేపదే విజ్ఞప్తి చేసినా వారు వినిపించుకోకపోవడంతో ఉభయసభలను సోమవారానికి వాయిదా వేస్తున్నట్లు లోక్‌సభ స్పీకర్, రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ ప్రకటించారు. అంతకుముందు రాజ్యసభలో వెల్‌లోకి దూసుకొచ్చిన ప్రతిపక్ష సభ్యులను మార్షల్స్ అడ్డుకున్నారు. దీనిపై విపక్ష నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్లమెంట్‌ను పారామిలటరీ దళం అదుపులోకి తీసుకుందని మండిపడ్డారు. మరోవైపు లోక్‌సభలో రిప్రజెంటేషన్ ఆఫ్ షెడ్యూల్డ్ ట్రైబ్స్ ఇన్ అసెంబ్లీ కానిస్టిట్యూయెన్స్ ఆఫ్ ద స్టేట్ గోవా బిల్లు%-%2024, ఇండియన్ పోర్ట్స్ బిల్లు-2025, మర్చంట్ షిప్పింగ్ బిల్లు%-%2024ను కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టింది.

**స్పీకర్ ఓం బిర్లాకు విపక్షాల లేఖ**

బిహార్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణపై తక్షణమే లోక్‌సభలో ప్రత్యేక చర్చ నిర్వహించాలని కోరుతూ స్పీకర్ ఓం బిర్లాకు ప్రతిపక్ష సభ్యులు లేఖ రాశారు. సరిగ్గా అసెంబ్లీ ఎన్నికల ముందు ఈ సవరణ ప్రక్రియ నిర్వహించడంపై వారు అనుమానాలు వ్యక్తంచేశారు. దేశంలో గతం ఇలాంటి పరిణామం ఎప్పుడూ జరగలేదని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ నిర్వహిస్తామని ఎన్నికల సంఘం సంకేతాలిస్తోందని గుర్తుచేశారు. ఈ ప్రక్రియ ఉద్దేశం పట్ల సందేహాలున్నాయని వెల్లడించారు. స్పీకర్‌కు రాసిన లేఖపై రాహుల్ గాంధీ(కాంగ్రెస్), టీఆర్ బాలు(డీఎంకే), సుప్రియా సూలే(ఎన్సీపీ), లాల్‌జీ వర్మ(సమాజ్‌వాదీ పార్టీ) తదితరులు సంతకాలు చేశారు.

**హరివంశ్‌కు మల్లికార్జున ఖర్గే లేఖ**

రాజ్యసభలో వెల్‌లో భద్రతా సిబ్బంది తమను అడ్డుకోవడం పట్ల విపక్ష నేత మల్లికార్జున ఖర్గే తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేశారు. అక్కడ సీఐఎస్ఎఫ్ సిబ్బంది కనిపించడం తమను దిగ్భ్రాంతికి గురి చేసిందన్నారు. ఈ మేరకు రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ హరివంశ్‌కు ఖర్గే శుక్రవారం లేఖ రాశారు. ప్రజాస్వామ్య పద్ధతితో నిరసన తెలిపే హక్కుకు కాలరాసే ప్రయత్నం జరిగిందని ఆరోపించారు. భవిష్యత్తులో సీఐఎస్ఎఫ్ సిబ్బంది రాజ్యసభ వెల్‌లోకి రాకుండా నియంత్రించాలని హరివంశ్‌ను కోరారు. పార్లమెంట్ ఉభయసభల లోపల భద్రతపై ప్రభుత్వానికి సంబంధం లేదని, అది సభాపతుల పరిధిలోని అంశమని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు స్పష్టంచేశారు.

## రాహుల్ గాంధీ వ్యాఖ్యలను తప్పుపట్టిన కాంగ్రెస్ ఎంపీలు

**న్యూఢిల్లీ :** భారత్, రష్యా సంబంధాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సమర్థించడాన్ని సొంత పార్టీకి చెందిన ఎంపీ శశిథరూర్ తప్పుబట్టారు. రాహుల్ వ్యాఖ్యలతో తాను విభేదిస్తున్నానని ఆయన స్పష్టం చేశారు.వాణిజ్య ఒప్పందాల గురించి మాట్లాడుతూ, భారత్-రష్యా ఆర్థిక వ్యవస్థలు ఇప్పటికే పతనమయ్యాయని, వాటిని మరింత దిగజార్చుకోవద్దని ట్రంప్ వ్యాఖ్యనించారు. భారత ఆర్థిక వ్యవస్థ పతనమైందంటూ ట్రంప్ వాస్తవం చెప్పారంటూ రాహుల్ గాంధీ సమర్థించారు. రాహుల్ గాంధీ తీరుపై అధికార పక్షం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇప్పుడు సొంత పార్టీ నేతల నుంచి ఆయన విమర్శలు ఎదుర్కొంటున్నారు.ట్రంప్‌ను రాహుల్ గాంధీ సమర్థించడంపై పార్లమెంటు వెలుపల మీడియా ప్రశ్నించగా, థరూర్ కొట్టిపారేశారు. భారత ఆర్థిక వ్యవస్థ ఎలా ఉందో అందరికీ తెలుసని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన మరో ఎంపీ కార్తి చిదంబరం కూడా రాహుల్ గాంధీ వ్యాఖ్యలతో విభేదించారు. ట్రంప్ సంప్రదాయేతర రాజకీయ నాయకుడంటూ చురకలు అంటించారు.

# కాలేజీలో కంప్యూటర్లో మాయం

మైనార్టీ గురుకుల బాయ్స్ కళాశాలలో
ఇంటి దొంగలా పనినా, బయటి వ్యక్తులా పనినా,
పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చెయ్యని కాలేజీ సిబ్బంది.

**వనపర్తి ప్రభాత సూర్య ప్రతినిధి...** వనపర్తి జిల్లా సాయి నగర్ కాలనీలో ఉండే తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ బాయ్స్ కాలేజీలో కంప్యూటర్లో చోరీ అయ్యాయి . వనపర్తి పట్టణం సాయి నగర్ కాలనీలో ఉండే తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ కాలేజీలో అనునిత్యం కాలేజీ స్టాప్,సెక్యూరిటీ సిబ్బంది నిఘాలో ఉండే కాలేజీలో 10 కంప్యూటర్లో చోరీ జరగడంపై అధికారులు ఫైర్ అయ్యారు.కాలేజీ ప్రిన్సిపల్ కంప్యూటర్లు మాయం అయినట్లు విజిలెన్స్ అధికారులకు సమాచారం ఇవ్వగా రెండు రోజుల క్రితం ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ఆర్ ఎల్ సి అధికారి ఖాజా బహుద్దీన్, విజిలెన్స్ అధికారులు కళాశాలను సందర్శించి ఆరా తీయగా జులై నెల 23వ తేదీన కంప్యూటర్లో చోరీ జరిగినట్లు కాలేజీ ప్రిన్సిపల్ అధికారులకు సమాచారం తెలిపారు. దీనిపై సమగ్ర విచారణ చేపట్టి చోరీకి గురి అయిన కంప్యూటర్లను ఇంటి దొంగల పనినా , లేదా బయట వ్యక్తుల పనినా దృష్టి పెట్టి రికవరీ అయ్యేలా చర్యలు చేపడతామని వారు అధికారికి తెలిపారు. కొద్దిరోజుల క్రితం కలెక్టర్ కార్యాలయంలో ఉన్న జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ కార్యాలయంలో బ్యాటరీల చోరీ జరిగింది. చోరీకి బాధ్యులు ఎవరని విషయం తేలకముందే అదే మైనార్టీ కాలేజీలో కంప్యూటర్లో మాయంపై చర్చనీయాంశమైంది. సీసీ కెమెరాల నిర్వహణ లోపం. కాలేజీలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసినా.. వాటి నిర్వహణపై అధికారులు, సిబ్బంది సరైన దృష్టి సారించకపోవటంతోనే చోరీ జరిగినట్లు తెలుస్తుంది, ఇటీవల కాలేజీలో సీసీ కెమెరాలు,ఫర్నిచర్, టీవీ ధ్వంసంకు గురయ్యాయి వందల సంఖ్యలో ఉండే విద్యార్థులు కాలేజీలో సీసీ కెమెరాలు పని చేయకపోవడంపై కాలేజ్ ప్రిన్సిపల్ నిమ్మకు నిరత్తినట్లు ఉండడంపై అధికారులు అసహనానికి గురి అయ్యారు. కాలేజీలో ఇంత తతంగం జరుగుతున్న పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చెయ్యకపోవడం, జిల్లా మైనార్టీ అధికారికి సమాచారం ఇవ్వకపోవడంలో ఉన్నా ఆంతర్యం ఏంటని కోసమెరుపు. ప్రిన్సిపాల్ కు మెమో జారీ చేశాం. మైనార్టీ గురుకుల కాలేజీలో చోరీ ఘటన రెండు రోజుల క్రితం మా దృష్టికి వచ్చింది, కాలేజీ ప్రిన్సిపల్ చోరీ ఘటనపై ఆరా తీయగా ఈనెల 23వ తేదీన చోరీ జరిగినట్లు ప్రిన్సిపాల్ కు చోరీ జరిగిన విషయం తెలుసు అయినా సమాచారం ఇవ్వలేదు 12 కంప్యూటర్లు ధ్వంసం అయినట్లు కూడా ప్రిన్సిపాల్ కు తెలుసు సమాచారం ఇవ్వకుండా విజిలెన్స్ అధికారులు తనిఖీ చేయడానికి వచ్చినప్పుడు విషయం




తెలిసింది. ఎండి. అఫ్జల్ఉద్దీన్, మైనార్టీ జిల్లా అధికారి వనపర్తి. చోరీ జరిగి వారం రోజులు అవుతున్న ఎందుకు సమాచారం ఇవ్వకుండా మౌనంగా ఉండిపోయారని దానిపై ప్రిన్సిపాల్ కు మెమో జారీ చేసాము అని అన్నారు. ప్రిన్సిపాల్ లెటర్ పెట్టండి అని చెప్పితే నిన్న సెక్రటరీ కి ఆయన లెటరు మాకు కూడా ఈ రోజే వచ్చింది. చోరి ఘటనపై విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకుంటాం. ఈ విషయం కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లామని ఈరోజు పోలీస్ స్టేషన్లో ప్రిన్సిపాల్ ను కంప్లైంట్ ఇవ్వమని చెప్పాము ...

# ఖమ్మం లో బ్రీత్ హాస్పటల్ పై చట్టపరమైన చర్యలు, మూసివేత

**ఖమ్మం ( సూర్య ప్రతినిధి)** జిల్లా కలెక్టర్ ఆదేశాలతో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. బి. కళావతి బాయి ఆధ్వర్యంలో ప్రోగ్రాం అధికారి డా. చందు నాయక్ సిబ్బంది మయూరి సెంటర్ లోని బ్రీత్ హాస్పటల్ లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి హాస్పటల్ క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ ఆక్ట్ ప్రకారం ఆసుపత్రిని మూసివేశారు.జూన్ 23 న కే.శ్రీదేవి(34) సంవత్సరాలు తల్లాడ వాస్తవ్యురాలు ఖమ్మం మయూరి సెంటర్ లోని బ్రీత్ హాస్పటల్లో అస్వస్థతతో చేరగా అక్కడి డాక్టర్ సిబ్బంది నిర్లక్ష్యం వల్ల ప్రాణాలు కోల్పోయిన సంధర్భంగా జిల్లా కలెక్టర్ వైద్య ఆరోగ్య శాఖాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి తీవ్రంగా మందలించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి బి. కళావతి బాయి మరియు సిబ్బంది ఆసుపత్రిలోని డాక్టర్ సిబ్బంది సేవల తీరులో నిర్లక్ష్యాన్ని క్షుణ్ణంగా పరిశీలించి ఆసుపత్రిని మూసివేశారు. అక్కడ వున్న పేషంట్లను జాగ్రత్తగా ప్రభుత్వ ప్రధానాసుపత్రికి తరలించారు. నకిలీ బిల్లులు సృష్టించిన మార్వెల్ హాస్పటల్ మూసివేత ఖమ్మం వైరా రోడ్ లోని మార్వెల్స్ హాస్పిటల్ లో గతంలో సుమారుగా 168 మంది పేషంట్లకు చికిత్స అందించినట్లుగా నకిలీ బిల్లులను సృష్టించి ముఖ్యమంత్రి సహాయనిధికి వైద్య ఖర్చుల నిమిత్తం సమర్పించారు.ఈ విషయంలో జిల్లా కలెక్టర్ ఆదేశాలతో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. బి. కళావతి బాయి ఆధ్వర్యంలో ప్రోగ్రాం అధికారి డా. చందు నాయక్ మరియు సిబ్బంది మార్వేల్ హాస్పటల్ లో పూర్తిస్థాయి తనిఖీలు నిర్వహించి తప్పుడు నకిలీ వైద్య బిల్లులు సమర్పించినట్లుగా తేలడంతో ఆసుపత్రిని మూసివేశారు. అక్కడ వున్న పేషంట్లను జాగ్రత్తగా




ప్రభుత్వ ప్రధానాసుపత్రికి తరలించారు. ఇందుకుగాను సమీప పోలీస్ స్టేషన్ లో మార్వేల్ డాక్టర్ పై కేసును నమోదు చేశామని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. బి. కళావతి బాయి తెలిపారు.

# బిఆర్ఎస్ నాయకుల వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన టీడీపి నేత వడ్డెం విజయ్

**ఖమ్మం( సూర్య ప్రతినిధి)** ఫామ్ హౌస్ లో కొడుకు అల్లుడు తో కేసీఆర్ మంత్రాంగం నీళ్ల దోపిడీ ఆంధ్ర దోపిడీ పేరుతో ప్రాంతీయ విభేదాలు రెచ్చగొడుతున్న టిఆర్ఎస్ నాయకుల ప్రకటనలను ఖమ్మం నగర అడ్ హాక్ కమిటీ కన్వీనర్ వడ్డెం విజయ్ తీవ్రంగా ఖండించారు. నెల ఖమ్మంలో ఆయన మాట్లాడుతూ కేసీఆర్ బాషలో చెప్పాలంటే మీది నోరా తాటి మట్టా అని కేసీఆర్ ఫక్తు డైలాగ్ ప్రకారంబేసిన్లు లేవు భేషజాలు లేవు.కత్తులు దూయడం కాదు కరచాలనం చేయాలి.ప్రతి ఏటా మూడు వేల టీఎంసీ లు గోదావరి జలాలు సముద్రంలో వృథాగా పోతున్నాయి. రాయల సీమను రత్నాల సీమ చేస్తానన్న కేసీఆర్ ముందు మీరేగా జగన్ సర్కారులో ప్రకటించినది. ఇప్పుడెందుకు మాట మార్చారు.ఆరోజు ఒప్పయింది ఈరోజు తప్పయిందా అని ప్రశ్నించారు.నీ భాష ప్రకారం నీది నోరా తాటి మట్టా లేక మోరీనా అవినీతి కవల పిల్లల మాదిరి నీ మిత్రుడు జగన్ అధికారంలో ఉంటే రాయల సీమ రత్నాల సీమ చేస్తానంటావు.చంద్రబాబు అధికారంలో ఉంటే మాట మార్చడం చూస్తే ఇదేనా కేసీఆర్ మీరు కోరుకున్న దేశ రాజకీయాల్లో గుణాత్మక రాజకీయం అంటే రచ్చబండ మీద కూర్చున్న ముసలోడు కూడా మీది శిఖండి రాజకీయం అంటున్నారు. సీడబ్లుసీ లెక్కల ప్రకారం ఏటా మూడు వేల టీఎంసీ లు గోదావరి జలాలు సముద్రం పాలవుతుంటే రాయల సీమ సాగునీటి కష్టాలు తీరేలా చంద్రబాబు బనకచర్ల ప్రాజెక్ట్ పై నీ అసూయ ఎందుకు వ్యాఫ్ కోస్ సంస్థ రెండు కాదు నాలుగు వందల టీఎంసీ లు వినియోగించే అవకాశం ఉందని ఫీజుబిలిటీ రిపోర్ట్ 2018 లోనే ఇచ్చారు కదా ఆ విషయం మీకు తెలుసు.నీళ్ళు నిధులు ఉద్యోగాలు సీమాంధ్ర వాళ్లు దోచారంటే నమ్మి రెండు సార్లు అధికారం ఇస్తే తిప్పి పోతల కాళేశ్వరం ప్రాజెక్ట్ తెలంగాణ గుది బండగా మార్చావు.అన్న ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీ స్థాపించి తెలంగాణలో బడుగు బలహీనవర్గాలకు రాజకీయ చైతన్యం అవకాశాలు కల్పిస్తే చంద్రబాబు పాలనలో తెలంగాణ మౌలిక వసతులు కల్పనతో ప్రజా జీవనంలో విప్లవాత్మక మార్పులు రూపకల్పన చేస్తే మీ పాలనలో కుటుంబ పాలన అవినీతి అరాచకం రజాకార్ల మాదిరి దోపిడీ దౌర్జన్యం ఇక చాలు తెలుగుదేశంతో పెట్టుకుంటే ప్రజా కవి కాళోజీ చెప్పినట్లు ప్రాంతం వాడే ద్రోహం చేస్తే ఏమి చేయాలో మీకు తెలుసు కదా నీళ్ల రాజకీయం చేయాలనుకుంటే పసుపు సైనికులు సునామీ లా నీ పార్టీని ముంచేస్తారు గుర్తుపెట్టుకో అని హెచ్చరించారు.నాడు తెలంగాణ తెలుగుదేశం పార్టీ



ఎమ్మెల్యేలను అందరినీ చేర్చుకుని టిడిఎల్పినే విలీనం పేరుతో విచ్ఛిన్నం చేసినప్పుడు ఎటు పోయారు.అలాగే కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే లను చేర్చుకుని దళిత నాయకుడ మల్లు భట్టి విక్రమార్క ప్రతి పక్ష నాయకుడు హెూదా లేకుండా చేసినప్పుడు మీ నోళ్లు మూగ పోయినాయా అని ప్రశ్నించారు

# రైతులు అవసరమైన ఎరువులు తగినంత తీసుకెళ్లాలి

షాపుల యజమానిలు ఎరువుల ధరలు రాసిపెట్టాలి
జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**పెబ్బేరు ఆగస్టు 1 ప్రభాత సూర్య** రైతులకు ఖరీఫ్ పంటకు అవసరమైన ఎరువు నిల్వలు ఉన్నాయి కాబట్టి రైతులకు ప్రస్తుతం అవసరమైన మేరకు మాత్రమే ఎరువులు తీసుకువెళ్లాలని జిల్లా కలెక్టర్ కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు శుక్రవారం పెబ్బేరు మున్సిపాలిటీలోని కిసాన్ జంక్షన్ ఫర్టిలైజర్ షాపు, శ్రీరంగాపూర్ మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం, గోదామును కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. దుకాణాల బయట రాసిపెట్టిన ఎరువుల నిలువలను, షాపు, గోదాములో ఉన్న నిలువలను పరిశీలించారు. కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ.యూరియా నిలువలు, డి. ఎ.పి నిలువలు ఆన్లైన్ లో నిక్షిప్తం ఉన్న నిల్వలతో సరిపోల్చి చూసారు. యూరియా 45 కిలోల బస్తాలు రూ. 266 చొప్పున, నానో యూరియా డబ్బా కు రూ. 265 చొప్పున అమ్ముతున్నట్లు ఫర్టిలైజర్ దుకాణం దారు వివరించారు.స్పందించిన కలెక్టర్ ఎరువులు యం.ఆర్.పి ధర కంటే ఎక్కువ ధరకు అమ్మితే చర్యలు ఉంటాయని చెప్పారు. రైతులకు అవసరమైన మేరకు



మాత్రమే ఎరువులు ఇవ్వాలని అవసరానికి మించి ఇచ్చి కృత్రిమ కొరత సృష్టించవద్దని హెచ్చరించారు.నానో యూరియా వాడకం పై రైతులకు అవగాహన కల్పించాలని మండల వ్యవసాయ అధికారిని ఆదేశించారు .ఎరువుల



దుకాణాలను మండల వ్యవసాయ అధికారులు ఎప్పటికప్పుడు ఆకస్మిక తనిఖీలు చేయాలని, ధరలను పర్యవేక్షించాలని కలెక్టర్ వ్యవసాయధికారికి సూచించారు.అన్ని ఎరువుల దుకాణాల బయట నిలువ, ధరల సూచిక బోర్డు ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. డిఎపి, యూరియా, జిప్సం, ఫాస్పరస్ వంటి ఎరువుల వివరాలు సూచిక బోర్డుపై ఉండాలని చెప్పారు.

## కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాల నిర్మాణ పనుల పునరుగతి పరిశీలన

46 స్నానపు గదులు,9 తరగతి గదులు, ప్రహరి గోడ పనుల పరిశీలన
ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి కృతజ్ఞతలు
మర్రిగూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాందాస్ శ్రీనివాస్



**లిప్రభాత సూర్య ప్రతినిధి, (మర్రిగూడ):**లిఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాలలో ఇంటర్మీడియట్ విద్యార్థిని విద్యార్థుల కోసం 9 తరగతి గదులు, 46 స్నానపు గదులు, పాఠశాల చుట్టూ ప్రహరి గోడను నిర్మించడం జరుగుతుందని అట్టి పనులను ఎమ్మెల్యే ఆదేశాల మేరకు పరిశీలించడం జరిగిందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాందాస్ శ్రీనివాస్ అన్నారు... నల్గొండ జిల్లా మర్రిగూడ మండలంలోని కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాలలో జరుగుతున్న నిర్మాణ పనులను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాందాస్ శ్రీనివాస్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి శుక్రవారం పనుల పురోగతిని పరిశీలించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు పాఠశాలలో ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా, చదువు పైనే దృష్టి పెట్టాలని ఉద్దేశంతో ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సహకారంతో ఈ నూతన నిర్మాణం పనులను ప్రారంభించడం జరిగిందని అన్నారు. అంతేకాక విద్యార్థులు త్రాగడానికి మిషన్ భగీరథ నీటిని నేరుగా ఫిల్టర్ కు అందించడం జరిగింది.. ఇంకా మానసిక ఉల్లాసానికి, శరీరక దారుధ్యానికి క్రీడలు ఎంతో ఉపయోగపడుతుందని విద్యార్థి దశ నుంచే క్రీడలను ఆస్వాదించాలని ఉద్దేశంతో ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి విద్యార్థులకు పాఠశాలలో నూతన క్రీడా స్థలాన్ని కూడా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.. విద్యార్థుల సమస్యలకు మార్గం సుగుమం చేసి, ఎలాంటి ఇబ్బందులు తలేత్తకుండా అన్ని సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. పాఠశాల అభివృద్ధికి సహకరించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు.. ఆయన వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రవీందర్ రావు, మాజీ జెడ్పిటిసి మేదరి యాదయ్య,మాల్ మార్కెట్ వైస్ చైర్మన్ నక్క శ్రీనివాస్ యాదవ్,మునుగోడు యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అప్పనబోయిన రాము యాదవ్ లు ఉన్నారు.. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మాస నీలిమ చంద్రశేఖర్,జంగిలి రవి, మారనేని లుడాడయ్య,ఐతపాక జంగయ్య, మాజీ ఎంపీటీసీ ఎర్పుల శ్రీశైలం,వెంకటంపేట బాలయ్య,మాల్ మార్కెట్ డైరెక్టర్ గంట మల్లేష్, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఉడతల కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకులవరం నరేందర్ రెడ్డి,ఎలిమినేటి సతీరెడ్డి,మేతరీ శంకర్, వడ్డే వెంకటేష్, ఎస్సీ సెల్ కన్వినర్ సిర్పంగి శ్రీనివాస్ గ్రామశాఖ అధ్యక్షులు సలవోజు బిక్షమాచారి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు...

## ప్రతి గ్రామంలో గొర్రెలకు, పశువులకు నీలి నాలుక వ్యాధి నిర్మూలన టీకాలు ఇవ్వబడును

నేటి నుంచి ఆగస్టు ఎనిమిదో తారీకు వరకు
పశు వైద్యాధికారి డాక్టర్ పి.సురేందర్



**ప్రభాత సూర్య ప్రతినిధి,( మర్రిగూడ):** మండలం పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీల్లో ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల పశు వైద్యాధికారి డాక్టర్ పి.సురేందర్ తెలిపారు. నల్గొండ జిల్లా మర్రిగూడ మండలం పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీలో నేటి నుంచి 8వ తారీఖు వరకు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గొర్రెలకు, పశువులకు నీలి నాలుక వ్యాధి నిర్మూలనకు టీకాలు వేయనున్నట్లు మండల పశు వైద్యాధికారి డాక్టర్ పి.సురేందర్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు.. ఇప్పటికే మండలంలో 6070 గొర్రెలకు పశువైద్య సిబ్బంది ఎల్లేష్, పసియుద్దిన్, శివ, టీకాలు ఇచ్చామని ఆయన పేర్కొన్నారు...

## కుమ్మరి సంఘం మండల కన్వీనర్ గా సిలువేరు శ్రీనివాస్ నియామకం



**చౌటుప్పల్. ఆగస్టు 1. ప్రభాత సూర్య :** యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ పురపాలక కేంద్రం లక్కారం పరిధిలోని జయశ్రీ ఫంక్షన్ హాల్ లో మండల కేంద్రంలోని వివిధ గ్రామాల కుమ్మర్లతో సమావేశ కార్యక్రమాన్ని శుక్రవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యాదాద్రి భువనగిరి జిల్లా కన్వీనర్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ హాజరై కుమ్మర్ల సమస్యలపై, అభివృద్ధిపై చర్చించారు. అనంతరం చౌటుప్పల్ మండల కుమ్మరి సంఘం కన్వీనర్ గా సిలువేరు శ్రీనివాసును నియమిస్తున్నట్లు ప్రకటించారు. వీరి తోపాటు కో కన్వీనర్ గా సిలువేరు వెంకటేష్, తాడూరు వెంకటేష్ లు, సభ్యులుగా తీగుల నరసింహ, కొర్పురి లింగయ్య, బొడ్డుపల్లి మల్లేష్, పోలేపల్లి ముత్యాలు, సిలువేరు నరేష్, రాధారపు జంగయ్యలను సభ్యులుగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా కుమ్మరి సంఘం మండల నూతన కన్వీనర్ గా ఎన్నికైన సిలువేరు శ్రీనివాస్ మాట్లాడుతూ... తనపై నమ్మకం ఉంచి తనను నియమించిన సంఘం నాయకులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.సంఘం అభివృద్ధి కొరకు నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. కుమ్మరి కులస్తులు రాజకీయంగా చైతన్యవంతులు కావాలని తెలిపారు.

## మైలార్ దేవ్ పల్లి డివిజన్ వినాయకనగర్‌లో కల్తీ అల్లం ఫ్యాక్టరీ

మైనర్లతో పనులు చేయిస్తున్న నిర్వాహకుడు
మండిపడుతున్న స్థానికులు



**గండిపేట్, : సూర్య ప్రతినిధి** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో కల్తీ అల్లం మాఫీయా రెచ్చిపోతుంది. స్థానికంగా పర్యవేక్షణ లేకపోవడంతో కల్తీ వ్యాపారస్తులు అడ్డగోలుగా వ్యవహరిస్తున్నారు. ఏకంగా కల్తీ అల్లం ఫ్యాక్టరీ పట్ల ప్రజలు మండిపడుతున్నా అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. ప్రధానంగా సర్కిల్ పరిధిలోని మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని వినాయకనగర్ లో కల్తీ అల్లం ఫ్యాక్టరీలో మైనర్ బాలురతో విధులు నిర్వహిస్తున్న రాజక్ అనే వ్యక్తి మురిగిపోయిన అల్లం తయారు చేస్తున్నారు. ప్రజల ప్రాణాలతో అధికారులు చెలగాటం ఆడుతున్నారు. అయినా సంబంధిత అధికారులు కనీసం కన్నెత్తి చూడటం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ విషయంపై స్థానికంగా అధికారులు పర్యవేక్షణ లేకపోవడం తీవ్ర ఆందోళనకు గురి చేస్తుంది. ఈ విషయంపై ప్రశ్నిస్తే బెదిరింపులకు సైతం పాల్పడుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నారు. దీంతో పాటు ఈ ఫ్యాక్టరీలో మైనర్లతో పనులు చేయిస్తున్నట్లు ప్రజలు మండిపడుతున్నారు. మైనర్లు పని కోసం వస్తే వారిపై శక్తికి మించిన భారం మోపుతున్నట్లు ప్రజలు తెలుపుతున్నారు. ఇప్పటికైనా అధికారులు దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రభాత సూర్య
తెలుగు జాతీయ దిన పత్రిక



# తెలంగాణలో అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు పంపిణీ

వనపర్తి ఎమ్మెల్యే తూడి మెగారెడ్డి

**పెబ్బేరు ఆగస్టు 1 ప్రభాత సూర్య** తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఇచ్చిన గ్యారంటీలను నెరవేర్చడంతో పాటు ప్రజల అవసరాలను గుర్తించి అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని. వనపర్తి ఎమ్మెల్యే. తూడి మేఘా రెడ్డి అన్నారు.శుక్రవారం పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలోని సహారా ఫంక్షన్ హాల్లో నిర్వహించిన తెల్ల రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో వనపర్తి ఎమ్మెల్యే. తూడి మెగా రెడ్డి.జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తో కలిసి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి మాట్లాడుతూ తెల్ల రేషన్ కార్డుల గురించి ప్రజలు 10 సంవత్సరాలు ఎదురు చూసారని కానీ గత పాలకులు ఇవ్వలేకపోయారని విమర్శించారు.పది సంవత్సరాల్లో వాళ్లే లబ్ధి పొందారు తప్ప ప్రజలకు చేసిందేమీ లేదన్నారు.10 సంవత్సరాల నుండి కొత్త రేషన్ కార్డులు లేక పెళ్లి అయిన వారి పేర్లు, పిల్లల పేర్లు రేషన్ కార్డుల్లో చేర్పించకపోవడంతో లబ్ధిదారులు చాలా నష్టపోవడం జరిగిందని అన్నారు. ఈ ప్రభుత్వం వచ్చాక ఇచ్చిన హామీలను నెరవేర్చడంతో పాటు ప్రజలకు అవసరమైన అన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుందని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం కల్పించడం జరిగింది అన్నారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, 500 రూపాయలకే సిలిండర్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ రెండు పథకాల్లో కొంత సాంకేతిక సమస్య వల్ల కొంతమందికి లబ్ధి చేకూరడం లేదని త్వరలోనే సమస్యను పరిష్కరించి అర్హులందరికీ లబ్ధి చేకూరుస్తామన్నారు.నిరుపేద ప్రజల సొంతింటి కల నెరవేర్చేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు ఇస్తుందన్నారు.పార్టీలకతీతంగా పారదర్శకంగా అర్హులైన ఒక్కో ఇంటికి రూ. 5.00 లక్షలు లబ్ధిదారుల ఖాతాల్లో జమచేయడం జరుగుతుందన్నారు. ఇప్పుడు రాని వారికి రెండవ దఫా మళ్ళీ ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేయడం జరుగుతుందన్నారు.జిల్లాలోని మహిళలకు 360 కోట్లు వడ్డీ లేని రుణాలు అందజేయడం జరిగింది. రైతు భరోసా, రైతు రుణమాఫీ తదితర పథకాలు అమలు చేసినట్లు తెలిపారు. రెండు లక్షల రూపాయల వరకు ఉన్న రైతుల రుణాలను 21 వేల కోట్లతో రైతు రుణమాఫీ చేయడం జరిగిందన్నారు. రైతులు పండించిన పంటను మద్దతు ధరతో ప్రభుత్వమే కొనుగోలు చేసిందన్నారు. నిరుద్యోగ యువతకు 65 వేల



ఉద్యోగాలు, ప్రైవేట్ రంగంలో లక్ష ఉద్యోగాలు కల్పించడం జరిగిందన్నారు. రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ఒక పండగ వాతావరంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. పెబ్బేరు మున్సిపాలిటీలో 545 కొత్త రేషన్ కార్డులు మంజూరు చేసినట్లు తెలిపారు. దీనిద్వారా 2200 మందికి లబ్ధిచేకురనున్నట్లు తెలిపారు. వనపర్తి జిల్లాలో 32,942 మందికి కొత్త రేషన్ కార్డులు మంజూరు చేసినట్లు తెలిపారు. తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి నెలకు 6 కిలోల చొప్పున ఉచిత సన్న బియ్యం అందజేస్తున్నట్లు తెలిపారు. ఎన్నో రోజుల నుండి ఎదురుచూస్తున్న రేషన్ కార్డు లబ్ధిదారులు కల కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చుతుందన్నారు. రేషన్ కార్డుల జారీ అనేది నిరంతర ప్రక్రియ అని ఎవరికైనా ఇప్పుడు మంజూరి కానీ పక్షంలో తహసిల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.ఎస్సీ వర్గీకరణ చేసి ఆర్డినెన్స్ చేసి అమలు చేయడం జరుగుతుంది. రాహుల్ గాంధీ కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు చేపట్టిన పాద యాత్ర సందర్భంగా కులగణన చేయించాలి అనే సూచనలతో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ . రేవంత్ రెడ్డి 1.4 లక్షల మంది ఉద్యోగులతో కులగణన చేయించి బి.సి లకు 42 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు ఆర్డినెన్స్ పాస్ చేసి గవర్నర్ కేంద్రం అడ్డంకులు సృష్టించి ఆమోదం తెల్పడం లేదన్నారు. దీనికొరకు త్వరలో డిల్లి వెళ్ళి కేంద్ర మంత్రులతో మాట్లాడి ఒప్పిస్తామని, ఒక వేళ ఒప్పుకోకుంటే జంతర్ మంతర్ వద్ద ధర్నాలు చేస్తామని చెప్పారు.ధరణిని అడ్డం పెట్టుకొని గత పాలకులు రాష్ట్రంలో 18 లక్షల ఎకరాలు భూ కబ్జాలకు పాల్పడ్డారని, భూభారతి చట్టం ద్వారా వాటినీ తిరిగి స్వాధీనం చేసుకునేందుకు ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందన్నారు.



వనపర్తి పెబ్బేరు రోడ్డు విస్తరణ పనులు త్వరలో పూర్తి అవుతుందన్నారు. పెబ్బేరు మున్సిపాలిటీలో అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పాటు చేసేవిధంగా బాధ్యత తీసుకుంటానని అన్నారు. పెబ్బేరు మున్సిపాలిటీలో కొత్త గోదాము, ప్రభుత్వ ఆసుపత్రి ఏర్పాటుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు .కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ తెల్ల రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం అనేది ఒక బృహత్తర కార్యక్రమంగా అభివర్ణించారు. ఎన్నో రోజుల నుండి పేద ప్రజలకు రేషన్ కార్డులు జారీ కాలేదన్నారు. ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న పేద ప్రజల కొత్త రేషన్ కార్డుల కల ప్రభుత్వం నెరవేర్చిందని, కొత్త రేషన్ కార్డులతో పాటు ఇప్పటికే ఉన్న పాత రేషన్ కార్డులలో కొత్తగా వచ్చిన వారి కుటుంబ సభ్యుల వివరాలు నమోదు చేసి ఆధునీకరించడం జరిగిందని తెలిపారు. కొత్త రేషన్ కార్డులతో పాటు రేషన్ కార్డు ఉన్నవారికి ఒక్కొక్కరికి నెలకు 6 కిలోల చొప్పున సన్న బియ్యం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఇప్పుడు కార్డులు పొందిన వారు రేషన్ షాపులో మూడు నెలల బియ్యం తీసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, ఆర్డీఓ సుబ్రమణ్యం , జిల్లా సివిల్ సప్లై అధికారి కాశీ విశ్వనాథ్, తహసిల్దారు మురళి, మార్కెట్ కమిటి చైర్మన్ ప్రమోదిని, వైస్ చైర్మన్ విజయవర్ధన్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అక్కి శ్రీనివాస్ గౌడ్. టౌన్ పార్టీ అధ్యక్షుడు. కారుపాకుల వెంకట రాములు. కాంగ్రెస్ పార్టీ మండల.ముఖ్య నాయకులు, రంజిత్. దయాకర్ రెడ్డి. సురేందర్ గౌడ్. మోతే రాములు. రామన్ గౌడ్. వివిధ గ్రామాల రేషన్ కార్డు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో ఆపరేషన్ లేకుండా నార్మల్ డెలివరీ చేస్తారు

ప్రతి ఒక గర్భిణీ స్త్రీ ప్రభుత్వ ఆసుపత్రిలో డెలివరీ చేయించుకోవాలి

బిడ్డ పుట్టిన ఆరు నెలల వరకు తల్లిపాలు తాగాలి

జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**పెబ్బేరు ఆగస్టు 1 ప్రభాత సూర్య** తల్లిపాల వల్ల కలిగే ప్రయోజనాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. ఆగస్టు 1 నుంచి 7 వరకు నిర్వహిస్తున్న ప్రపంచ తల్లిపాల ఉత్సవాలు కార్యక్రమం సందర్భంగా శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో పెబ్బేరు ప్రాథమిక ఆసుపత్రిలోని వెల్నెస్ సెంటర్ లో ఏర్పాటు చేసిన ప్రపంచ తల్లిపాల ఉత్సవాలు కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. బిడ్డ పుట్టిన తర్వాత 6 నెలల వరకు తల్లిపాలు ఖచ్చితంగా తాపాలని, తల్లిపాలు తాగిన బిడ్డ జీవితాంతం బలంగా ఆరోగ్యంగా ఉంటాడని కలెక్టర్ మహిళలకు విచారించారు. తల్లిపాలు తగిన వ్యక్తికి రోగనిరోధక శక్తి ఎక్కువగా ఉంటుందని, ఎన్నో వ్యాధుల బారిన పడకుండా రక్షణ పొందుతాడని చెప్పారు. అందువల్ల పిల్లలకు డబ్బా పాలు కాకుండా తల్లి పాలను తాపాలని



సూచించారు. తల్లిపాల గొప్పతనాన్ని, తల్లిపాలు చేసే మేలును ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు.జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. శ్రీనివాసులు మాట్లాడుతూ బిడ్డ పుట్టాక గంట వ్యవధిలో ఖచ్చితంగా తల్లిపాలు తాపాలని, గంట లోపు వచ్చే పాలను ముర్రు పాలు అంటారని ముర్రు పాలు అమృతంతో సమానమని చెప్పారు.



పాప పడుకున్నప్పుడు పాలు ఎట్టి పరిస్థితుల్లోనూ తాపవద్దని, బిడ్డకు పాలు ఏ విధంగా పట్టాలి అనేది డాక్టర్ డెమో చూపించారు. తల్లిపాల వల్ల కలిగే ప్రయోజనాలను ఈ కార్యక్రమంలో. ప్రోగ్రాం ఆఫీసర్లు డా సాయినాథ్ రెడ్డి, డా. పరిమళ, మెడికల్ ఆఫీసర్, హెల్త్ అసిస్టెంట్ రాజశేఖర్ సిబ్బంది, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

# నువ్వు పోలీస్వా లేక... కాంగ్రెస్ కార్యకర్తవా?

**రైతుకి అన్యాయం చేసినందుకు నిరసన తెలిపితే అరెస్ట్ చేస్తావా...?**

**మహిళా అని చూడకుండా బూతులు తిడుతావా...?**

**బోరు పీకి పక్కకి వేయడం..!రైతుని రోడ్డు మీద పడెసినట్టే...!**

**రైతు ఓదెలుకి న్యాయం చేయాలి.**

**మున్సిపల్ కమిషనర్ ను సస్పెండ్ చేయాలి..**

**మాజీ ఎమ్మెల్యే గండ్ర**

**జయశంకర్ భూపాలపల్లి :** భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని మంజూరునగర్ నందు గత 30 ఏండ్లు గా బర్ల ఫామ్ పెట్టుకుని, పాలు అమ్ముతూ జీవనం సాగిస్తున్న కూరాకుల ఓదెలు – లలిత లకు చెందిన గేదెల ఫామ్ ను కూల్చివేసిన మునిసిపల్ కమిషనర్ ను వెంటనే సస్పెండ్ చేయాలని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణ రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం భూపాలపల్లి ఏమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గేదెలను తోలి నిరసన తెలిపిన రైతు ఓదెలు ఇంటి వద్ద చేస్తున్న నిరసన కార్యక్రమానికి మద్దతు తెలుపుతూ వారికీ భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి సంఘీభావం తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలతో కలిసి శుక్రవారం మాజీ ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ...కూరకుల ఓదెలు యొక్క పశువుల కొట్టాన్ని చాలా దుర్మార్గంగా,ఈ రాష్ట్రంలో చట్టమే లేదన్నట్లు,నేను చెప్పేదే చట్టం అన్నట్లు కూలగొట్టడం జరిగింది. నిన్న పోలీసు, మున్సిపల్ అధికారులు ఇంత విచ్చల వీడి అధికారం ఎక్కడి నుండి వచ్చిందో అర్థం కావడం లేదని అన్నారు.పోలీసు అధికారులు చట్టాన్ని కాపాడాలి కానీ భూపాలపల్లి లో ఒక్కరి మోచేతి నీళ్ళు తాగడం సరికాదని,ఇదే కాదు భూపాలపల్లి లో చాలా జరుగుతున్నాయని అయినా ఎస్ పీ జిల్లా హెడ్ క్వార్టర్లోనే ఉన్నా కూతవేటు దూరంలో ఇంత దుర్మార్గం జరుగుతుంటే ఏమి చేస్తున్నారు అని ప్రశ్నించారు. ఇక్కడుండేటట్టువంటి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆయన ఎమ్మెల్యే కార్యకర్తగా పనిచేయాలనుకుంటే యూనిఫాం తీసి చేయాలని, లేదంటే ఖాకీ డ్రెస్ వేసుకుంటే సీ ఐ గా వ్యవహరించాలని చెప్తున్నారు. ఈ సందర్భంగా సీ ఐ కి ప్రజల తరుపున విజ్ఞప్తి చేస్తున్న మీరు చిన్న వయసు వారు,మీకు ఇంకా చాలా భవిష్యత్ ఉందనిఎమ్మెల్యేకి అనుచరుడిగా పనిచేయడం చాలా బాధాకరమని ఎమ్మెల్యే ఏది చెపితే అది చేయడం సరియైన పద్ధతి కాదనిఈ స్కూల్ కి భూమి దానం చేసినటువంటి మోహినోద్దీన్ ఈ స్కూల్ బాట కోసం ఆనాడే 12 ఫీట్స్ రోడ్డు ఇవ్వడం జరిగిందని అందులో రోడ్డు నిర్మించాలని,ప్రైవేట్ ప్రాపర్టీలో దౌర్జన్యంగా రోడ్డు వేయడానికి మీకు అధికారం ఎవరిచ్చారని ప్రశ్నించారు. ఇక్కడ ఉన్న ఎకరం భూమి యొక్క ప్రవేట్ వ్యక్తులకు లాభం చేయడం కొరకు దుర్మార్గంగా రోడ్డు వేయడం ఏంటి. ఈ భూమిలో స్థానిక ఎమ్మెల్యేకు వాటా ఉందని ఆయన కార్యకర్తలు కావటం ఉందా లేక పోలీస్ అధికారులకు ఉందా , రెవెన్యూ అధికారులకు వాటా ఉందా,లేక మున్సిపల్ అధికారులకు వాటా ఉందా అని వివరించాలని అన్నారు. అమాయకు లైనటువంటి నోరులేనటువంటి వ్యక్తులను ఎంత ఘోరంగా ఇబ్బంది పెట్టడం ఏదైతే ఉందో మంచి పద్ధతి కాదు.వారు అనుకుంటూ ఉండవచ్చు అధికారం శాశ్వతంగా ఉంటుంది, సీఐగా ఎప్పటికి ఉంటామని మేం చెప్తా ఉన్నాం ఇలాంటి దుర్మార్గాలు చేస్తే మాత్రం ఖచ్చితంగా ఎవరికైతే అన్యాయం చేస్తారో వారి పక్షాన మేము ఉంటాం వారికి అండగా ఉంటాం వారి మీద చొట్ట పరంగా న్యాయపరంగా చేయాల్సినటువంటి న్యాయం చేస్తాం అందుకు కావాల్సిన ప్రొసిడింగ్స్ మా పార్టీ తరఫున టేక్ ఆఫ్ చేస్తాం. ఎవరిచ్చారండి వీళ్ళకి ఈ అధికారం పట్టా ల్యాండ్లో ప్రవేట్ ప్రవర్తిలో రోడ్డు వేసే అధికారం ఎవరిచ్చారు అని ప్రశ్నించారు. ఎవరైతే రైతు యొక్క పశువుల కొట్టం కొలగొట్టారు వారు ఆవేదన వ్యక్తం చేస్తూ నాకు న్యాయం చేయాలంటూ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులోకి బర్లను తోలి నిరసన చేస్తే వారిని అరెస్టు చేసి రాత్రి 12 గంటలకు వదిలిపెట్టడం దేనికి సంకేతం అని ప్రశ్నించారు. మున్సిపల్ అధికారులను హెచ్చరిస్తున్నాను తక్షణమే వారి యొక్క బర్ల షెడ్డును నిర్మించి వారికి అండగా ఉండకపోతే కబడ్దార్ మేం తప్పకుండా ఇది ఎండింగ్ అయ్యేవరకు వారికి న్యాయం జరిగే వరకూ వారి పక్షాన పోరాడుతామని తెలియజేస్తున్నాం. చట్టం ఒకరు చుట్టం ఇంకొకరికి వేరే అనే పద్ధతిలో ఉద్యోగం చేస్తున్నారు. ఈరోజు ఉండేటటువంటి సర్కిల్ ఇన్స్పెక్టర్ కు చెప్తా ఉన్నాం. మీరు చేయాలనుకుంటే నిజాయితీకి నిష్పక్షపాతంగా ఉద్యోగం చేయండి లేదా మీరు ఇక్కడి నుంచి వెళ్ళిపోతే బాగుంటుంది, అంతేగాని ఇంత దుర్మార్గంగా ఎమ్మెల్యే చెప్తే చేస్తానంటే మాత్రం చూస్తూ ఊరుకోం. జిల్లా కలెక్టర్ గారికి ఒక విజ్ఞప్తి ఈరోజు మొదలు గారి పక్షాన కోరేది ఏమిటంటే ఈ మున్సిపల్ కౌన్సిలర్కి ఇంత విస్తృతమైన అధికారాలు ఎవరు ఇచ్చారు. ఈ మున్సిపల్ కమిషనర్ను నేను గతంలో శాసన సభ్యుడిగా ఉన్నప్పుడు ఇతనిపై అవినీతి ఆరోపణలు డిజిల్ అక్రమంగా తీసుకోవడం, చేయని పనులు చేసినట్టుగా బిల్లులు పెట్టుకోవడం, డబ్బులు డ్రా చేస్తున్న సందర్భంగా మున్సిపాలిటీ ఆ రోజు సరెండర్ చేయడం జరిగింది. ఆరోజు సరెండర్ చేస్తే ఉద్యోగంలో ఇబ్బందులు వస్తాయి అని రిక్వెస్ట్ చేసుకుని లాంగ్ లీవ్ పెట్టి ట్రాన్స్ఫర్ అయి వెళ్లిపోయిన వ్యక్తిని మళ్లీ ప్రభుత్వ మారగానే ఈ అవినీతి అధికారిని తీసుకొచ్చి ఇక్కడ పెట్టడంలో అంతర్యం ఏమిటని అర్థం కావడం లేదు. అంటే ఆరోజు అవినీతిపరుడు గా అధికారి మరి ఈరోజు అవినీతిలో వాటా ఇస్తానని అధికార యంత్రంగానికి చెప్పిండా, లేక ఇక్కడ ఉన్నటువంటి నాయకుని ప్రసన్నం చేసుకొని ఈ పోస్టింగ్ తీసుకున్నారో తెలియదు కానీ ఈ రోజు ఆయన వచ్చిన తర్వాత అవినీతి విలయ తాండవం చేస్తుంది. మున్సిపాలిటీలో ఎక్కడా కూడా చెత్త తీసిన దాఖలలు లేవు,ఎక్కడా కూడా పారిశుధ్య పనులు జరగడం లేదు, కనీసం బ్లీచింగ్ పౌడర్ చల్లేవారు లేరు. మున్సిపల్ కౌన్సిల్ పదవి అయిన తర్వాత కమిషనర్ యొక్క పద్ధతి ఇష్టారాజ్యంగా నిర్వహిస్తున్నాడు.మీ ముందే మేము ఫోన్ చేస్తున్న లిఫ్ట్ చేయకపోవడం ఏమిటని ప్రశ్నించారు. ఈ రోజు ఓదెలుకి జరిగిన అన్యాయాన్ని దృష్టిలో పెట్టుకుని మున్సిపల్ కమిషనర్ ని సస్పెండ్ చేయాలని విజ్ఞప్తి చేశారు.వారి వెంట పట్టణ బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మైలార్ దేవ్ పల్లి డివిజన్ లో సమస్యల పరిష్కారంపై దృష్టి

నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్ మైలార్ దేవ్ పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి



**గండిపేట్, : సూర్య ప్రతినిధి** రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలో ప్రజలు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా పరిష్కరించడం జరుగుతుందని నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్ మైలార్ దేవ్ పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం డివిజన్ పరిధిలోని దుర్గానగర్ లో స్థానికుల విజ్ఞప్తి మేరకు దెబ్బతిన భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ, నాలా బాక్స్, డ్రైన్ వ్యవస్థ సంబంధిత సమస్యలను రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి జలమండలి, మున్సిపల్ అధికారులతో కలిసి పరిశీలించారు. కాగా స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పట్టించుకోవడం లేదని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మాన్సూన్ హైడ్రా సిబ్బందితో తక్షణమే తాత్కాలికంగా సమస్యలు పరిష్కరించారు. అదేవిధంగా రెండు, మూడు రోజుల్లో డ్రైనేజీ పైప్ లైన్ పనులు ప్రారంభమవుతాయని, నాలాకు సంబంధించిన పనులు కూడా ప్రారంభమవుతాయని స్థానికులకు తెలిపారు. ప్రజలకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పనులు త్వరగా పూర్తిచేయాలని, పనులలో ఎక్కడ ఎలాంటి నాణ్యత లోపాలు లేకుండా నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ సకాలంలో నిర్ణీత సమయంలో అభివృద్ధి పనులను పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకొని ప్రజా సమస్యల శాశ్వత పరిష్కారానికి అహర్నిశలు కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రజలకు సమస్యలు తలెత్తకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. డివిజన్ పరిధిలో ఏమైనా సమస్యలు ఉంటే బస్తీవాసులు తన దృష్టికి తీసుకుని వస్తే అధికారులతో మాట్లాడి ప్రజా సమస్యలను పరిష్కరించడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని బస్తీవాసులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు మన్మోహన్ రెడ్డి, శ్రీనివాస్, మల్లేష్ యాదవ్, బొమ్మరాజు నరసింహ, శ్రావణ్ గౌడ్, జిత్తు కిషోర్, శేఖర్, రాజు యాదవ్, గణేష్ గౌడ్, మధుసూదన్ రెడ్డి, శంకర్ రెడ్డి, జీహెచ్ఎంసీ ఏఈ నరసింహ మూర్తి, వర్క్ ఇన్స్పెక్టర్ రాహుల్, జలమండలి మేనేజర్ ప్రసాద్, జిహెచ్ఎంసి జవాన్ శేఖర్, హైడ్రా సిబ్బంది బస్తీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## సమాజ చైతన్యం కోసం యువత ముందుకు కదలాలి

పుర ప్రముఖుల పిలుపు



**గండిపేట్, : సూర్యా ప్రతినిధి** నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆశయాలు స్ఫూర్తిగా యువత సమాజ చైతన్యం కోసం సంఘటితంగా ముందుకు సాగాలని అత్తాపూర్ డివిజన్ హైదర్గూడా పుర ప్రముఖులు పిలుపునిచ్చారు. హైదర్గూడలోని సుభాష్ చంద్రబోస్ విగ్రహం వద్ద శుక్రవారం నేతాజీ సుభాష్ చంద్రబోస్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన జాతీయ పతాక ఏర్పాటు కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీ నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు, పుర ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పుర ప్రముఖులు మాట్లాడుతూ.. యువత లైబ్రరీ, డిజిటల్ లైబ్రరీలు, కమ్యూనిటీ హాల్స్ ఏర్పాట్ల ద్వారా సమాజంలో మరింత చైతన్యం తీసుకురావడానికి ముందుకు రావాలని పుర ప్రముఖులు పిలుపునిచ్చారు. డ్రగ్స్ వంటి సాంఘిక దురాచారాల నిర్మూలనకు నడుం బిగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు కోలన్ సుభాష్ రెడ్డి, మేడం రామేశ్వరరావు, నారగూడెం మల్లారెడ్డి, చనివెల్లి శేఖర్ రెడ్డి, చేట్టి గారి నరేందర్, సోమారం రాజ్ కుమార్, రవీందర్, నల్లింగ్ రమేష్, జయానంద రెడ్డి, కాశీ విశ్వనాథ్ గౌడ్, పెంటారెడ్డి, బాల్ రెడ్డి, విజయ్ కుమార్ నేతాజీ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు సుల్గే వెంకటేష్, ప్రణవభక్త సమాజం ప్రతినిధులు మోంద్ర నర్సింహ, అశోక్, హరినాథ్ నేతాజీ యూత్ అసోసియేషన్ ప్రతినిధులు రాజేందర్, ధనుంజయ్, శ్రీశైలం, బాలకృష్ణ, హరి, జగన్, శ్రీనివాస్, సాయినాథ్, సతీష్ తదితరులు పాల్గొన్నారు

## మణికొండలో బీఆర్ఎస్ బలోపేతం లక్ష్యం

మున్సిపాలిటీ పార్టీ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ



**గండిపేట్, : సూర్యా ప్రతినిధి** ప్రజలు రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనపై విసుగు చెందారని మున్సిపాలిటీ పార్టీ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ అన్నారు. శుక్రవారం భారత రాష్ట్ర సమితి మణికొండ మున్సిపాలిటీ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ ఆధ్వర్యంలో మాజీ మంత్రి, మహేశ్వరం శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి, రాష్ట్ర పార్టీ యువ నాయకుడు రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డిలను శుక్రవారం కలిశారు. ఈ సందర్భంగా మణికొండ యువజన విభాగం అధ్యక్షుడు సంగం శ్రీకాంత్ సమక్షంలో యువజన విభాగం కమిటీని నియమించారు. కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా పి.శివకుమార్, ప్రధాన కార్యదర్శిగా మహేశ్వరం సుమన్, ఉపాధ్యక్షులుగా కందడ ప్రవీణ్, ఏ.తిరుపతి, కార్యదర్శిగా ఎం.శ్రవణ్ లను, క్రిస్టియన్ మైనారిటీ విభాగం అధ్యక్షుడు కొలువురి జయరామ్ సమక్షంలో విభాగపు ప్రధాన కార్యదర్శిగా బండి శ్యామ్ సుందర్, ఉపాధ్యక్షులుగా యాలల బెన్నీ, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా ప్రమోద్, కార్యదర్శిగా ఎం.కృపాకర్, ఉప కార్యదర్శిగా రఘు వంశీ, కోశాధికారిగా శేషనాగ్ షిండే తదితరులకు పదాధికారులుగా నియామక పత్రాలు అందజేశారు. వీరితో పాటు కొంత మంది పార్టీలో చేరారు. వారికి కండువాలు కప్పి స్వాగతించారు. ప్రజలు కాంగ్రెస్ పాలనను దృష్టిలో పెట్టుకొని బీఆర్ఎస్ పార్టీపై మొగ్గు చూపుతున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అరాచక పాలనను ప్రజలకు వివరించి పార్టీ బలోపేతానికి శ్రమించాలన్నారు.

# శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా బోనాల ఉత్సవాలు





**చౌటుప్పల్,ఆగస్టు 01, ప్రభాత సూర్య :** యాదాద్రి భువనగిరి జిల్లా,చౌటుప్పల్ పురపాలక కేంద్రంలోని శ్రీ చైతన్య పాఠశాలలో శుక్రవారం శ్రీ మహంకాళి అమ్మవారి బోనాల పండుగ వేడుకలు భక్తిశ్రద్ధలతో అత్యంత వైభవంగా, సంప్రదాయబద్ధంగా ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబిస్తూ నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను విశేషంగా కట్టుకున్నాయి. పాఠశాల ప్రాంగణం బోనాల పండుగ వాతావరణంలో కళకళలాడింది. సాంప్రదాయ సంగీత ధ్వనులు, విద్యార్థుల నృత్య ప్రదర్శనలు, అమ్మవారికి బోనం సమర్పణ దృశ్యాలు, రంగురంగుల రంగవల్లులతో అలంకరించిన పాఠశాల ఆవరణ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీ చైతన్య విద్యాసంస్థల ఏజీఎం టి సతీష్ పాల్గొని వారి చేతుల మీదుగా పూజా కార్యక్రమాలు నిర్వహించి ప్రారంభించారు. బోనాల ఉత్సవాల సందర్భంగా విద్యార్థులు, అధ్యాపకులు, పాఠశాల సిబ్బంది డప్పు వాయిద్యాలతో, ఆటపాటలతో, సాంప్రదాయ నృత్యాలతో, పులి రాజు వేషధారణతో బోనాలను నెత్తినెట్టుకొని ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి బోనాలను సమర్పించారు. ఈ సందర్భంగా శ్రీ చైతన్య విద్యాసంస్థల ఏజీఎం టి సతీష్ విద్యార్థులకు బోనాల పండుగ ప్రాముఖ్యతను తెలియజేశారు. పాఠశాలలో ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం వలన తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు, పండుగల విశిష్టతలు విద్యార్థులకు తెలుస్తాయని ప్రిన్సిపాల్ శ్వేత బౌన్స్ విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఆర్ ఐ ఎం వెంకటరెడ్డి, కోఆర్డినేటర్స్ రఘు వంశీ, కామేశ్వరి,ప్రీతి, ఏవో గోపీచంద్, డీన్ దుర్గాప్రసాద్, ప్రైమరీ ఇంచార్జ్ పరమేశ్వరి, పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బాలాజీ రామకృష్ణ దేవాలయంలో కుంకుమార్చన



**చౌటుప్పల్. ఆగస్టు 01. ప్రభాత సూర్య :** చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని వలిగొండ రోడ్డులో గల శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో మహిళ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం కుంకుమార్చన కార్యక్రమంలో మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉమెన్స్ క్లబ్ ఆర్గనైజర్ ఎడ్ల హిమబిందు,సభ్యులు బసిరెడ్డి అరుణ,సామినేని దీపిక,దింటకుర్తి నాగలక్ష్మి,రాచకొండ శ్రీలత,ఎడ్ల అక్షయ,మహిళ భక్తులు, దేవస్థాన కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# సాయుధ రైతాంగ పోరాట యోధుడు కాచం కృష్ణమూర్తి స్ఫూర్తితో భూ పోరాటాలకు సిద్ధం కావాలి

సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు యండి జహంగీర్





**భువనగిరి, ఆగస్టు01( ప్రభాత సూర్య):** భూమికోసం, భుక్తి కోసం, పీడిత తాడిత ప్రజల విముక్తి కోసం రాచరిక వ్యవస్థకు, ఫ్యూడల్ వ్యవస్థకు వ్యతిరేకంగా బక్క చిక్కిన పేదలను ఒక్కటి చేసి వారి చేత బంధుకూలు పట్టించి సాయుధ రైతాంగ పోరాటంలో ముందు నడిచిన పోరాట యోధుడు, వందలాది ఎకరాల భూములను పేదలకు పంచిన భూ పోరాటాల దిక్సూచి కామ్రేడ్ కాచం కృష్ణమూర్తి 19వ వర్ధంతి స్ఫూర్తితో పేదలు, వ్యవసాయ కూలీలు మరోసారి భూ పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు యండి. జహంగీర్ పిలుపునిచ్చినారు. శుక్రవారం సుందరయ్య భవన్, భువనగిరిలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కామ్రేడ్ కాచం కృష్ణమూర్తి 19వ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళులర్పించడం జరిగింది. అనంతరం " భూ భారతి – భూ సమస్యలను పరిష్కరిస్తుందా " అనే అంశంపై చర్చా వేదిక కార్యక్రమాన్ని జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి అధ్యక్షతన నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జహంగీర్ పాల్గొని మాట్లాడుతూ ఆనాడు వెట్టి చాకిరికి, దోపిడికి, బానిస విధానానికి ఆత్మగౌరవ పోరాటాలు, భూమి బుక్తి విముక్తి పోరాటాలు నిర్వహిస్తే ప్రజలు నేటి వరకు స్వేచ్ఛగా జీవిస్తున్న పరిస్థితి ఉన్నదని అన్నారు. కానీ దేశంలో అధికారంలో చేపట్టిన బిజెపి గత పది సంవత్సరాల్లో అనేక చట్టాలను మారుస్తూ ప్రజల హక్కులను కాలరాస్తూ రాజ్యాంగ స్ఫూర్తినే దెబ్బతీయాలనె కుట్రలు చేస్తున్నదని విమర్శించారు. భారత దేశాన్ని దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టి ప్రభుత్వ రంగాన్ని ప్రైవేటు పరం చేసి పరిపాలన కొనసాగిస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో కూడా పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో దళారుల రక్షణ కోసం, కార్పొరేట్ శక్తులకు, భూస్వాములకు తిరిగి భూములను అప్పజెప్పడానికి ధరణి అనే చట్టాన్ని తెచ్చి రైతులను, పేదలను ఇబ్బందుల పాలు చేశారని విమర్శించారు. ధరణి చట్టం వల్ల అనేకమంది పేదలు నూతన పాసుబుక్కులు రాక ప్రభుత్వ సంక్షేమ పథకాలకు కూడా దూరమయ్యారని ఆవేదన వెలిబుచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన భూ భారతి చట్టంలో ఉన్న కొన్ని లోపాలను సరిచేసి చట్టాన్ని అమలు చేసి రాష్ట్రవ్యాప్తంగా, జిల్లా వ్యాప్తంగా పేదలు సాగు చేసుకుంటున్న భూములకు వెంటనే పట్టాదారు పాసుబుక్కులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. జిల్లాలో కొనసాగుతున్న భూ పంపిణీ నిషేధం కూడా ఎత్తివేయాలని అన్నారు. ఎక్కడైతే ప్రభుత్వ భూములు ఉన్నాయో ఆ భూములన్నిటిని సర్వే చేసి ఇండ్ల స్థలాలు లేని పేదలందరికీ 120 గజాల చొప్పున ఇంటి స్థలం ఇవ్వాలని, రెండు ఎకరాలు చొప్పున సాగు భూమి ఇవ్వాలని ప్రభుత్వానికి సూచించారు. నాడు కృష్ణమూర్తి కూలీల, రైతుల కార్మికుల సమస్యలపై పోరాడి అన్ని వర్గాల ప్రజా నాయకుడిగా ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచారని వారి స్ఫూర్తిని కొనసాగించడానికి ప్రజా పోరాటాలను ఉధృతం చేయాలని వారు సూచించారు. సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి రాచకొండ జనార్ధన్, బీఎస్పీ రాష్ట్ర నాయకులు బట్టు రామచంద్రయ్యలు మాట్లాడుతూ దళారుల రక్షణ కోసం తెచ్చిన ధరణి చట్టాన్ని రద్దుచేసి భూ భారతి చట్టాన్ని తేవడాన్ని స్వాగతిస్తున్నామని కానీ గత ప్రభుత్వం అనుసరించిన విధంగా ఈ ప్రభుత్వము తమ విధానాలను అమలు చేయొద్దని సూచించారు. ఇప్పటికైనా జిల్లా వ్యాప్తంగా భూమి లేని పేదలను గుర్తించి వారందరికీ ప్రభుత్వ భూములను పంచాలని అన్నారు. ప్రజల చేతికి భూమి వస్తేనే దరిద్రం పోతుందని, నిరుద్యోగ సమస్య పరిష్కారం అవుతుందని, ప్రజల జీవన విధానంలో మార్పు వస్తుందని వారు తెలియజేసారు. దేశంలో నరరూప రాక్షసుడైన మోడీ ప్రభుత్వం వచ్చిన తర్వాత 500 ఆదివాసి గూడాల్లో ఐదు లక్షల ఎకరాల పైగా భూమి రక్షణ కోసం ఉద్యమాలు జరుగుతున్నాయని అన్నారు. ఆనాడు కామ్రేడ్ కృష్ణమూర్తి లాంటి వాళ్లు అనేకమంది ప్రజల పక్షాన పోరాడి హక్కులను చట్టాలను సాధించుకున్నారని అన్నారు. ఈనాటి పాలకులు ఆ చట్టాలను, హక్కులను కాలరాయడానికి కపట నాటకాలు ఆడుతున్నారని విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకం రైతులు, కూలీలు, కార్మికులు, ప్రజలు ఐక్యంగా పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మ, సిఐటియు జిల్లా అధ్యక్షులు దాసరి పాండు, ఐలు జిల్లా అధ్యక్షులు బొల్లెపల్లి కుమార్, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బర్రె సుదర్శన్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గంగాదేవి సైదులు, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి, జిఎంపిఎస్ జిల్లా కార్యదర్శి దయ్యాల నర్సింహ, ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు కళ్లెపు అడవయ్య పాల్గొని మాట్లాడగా రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాటూరి బాలరాజు, తిరందాసు గోపి విజ్ఞాన కేంద్రం ట్రస్టు అధ్యక్షులు గద్దె నర్సింహ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జూకంటి పౌలు, జిల్లా సహాయ కార్యదర్శి సిరిపంగి స్వామి, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్ , ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి వీర్లపల్లి ముత్యాలు, సిపిఎం భువనగిరి పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ , రజక వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి వడ్డబోయిన వెంకటేష్ , ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా కార్యదర్శి వనం రాజు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు సిలువేరు ఎల్లయ్య , కొండపురం యాదగిరి, నాయకులు కొండపురం పౌల్, మూడుగుల బాలరాజు, ఉప్పలయ్య , బండారి ప్రభాకర్, రాంబాబు, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బొమ్మిరెడ్డి వెంకటరెడ్డి జన్మదిన వేడుకలు



**చౌటుప్పల్. ఆగస్టు 01, ప్రభాత సూర్య :** బీఆర్ఎస్ పార్టీ చౌటుప్పల్ మున్సిపాలిటీ కన్వీనర్ బొమ్మిరెడ్డి వెంకటరెడ్డి జన్మదిన వేడుకలు స్థానిక బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఆయనతో కేక్ కట్ చేయించి బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు శాలువాలతో పూలదండలతో సత్కరించారు.అలాగే మైనార్టీ నాయకులు ఇబ్రహీం పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేయించి వారిరువురికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు..ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి , మండల పార్టీ అధ్యక్షులు గిర్కటి నిరంజన్ గౌడ్ , టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తాడూరి పరమేష్ , చిన్నం బాలరాజు , టౌన్ యువత అధ్యక్షులు తోర్పునూరి నరసింహ, ఆరుట్ల లింగస్వామి, వలందాసు సతీష్, గజేంద్ర, శంకర్ రెడ్డి గారు ముషీర్ , ఢిల్లీ శంకర్ రెడ్డి , నలపరాజు రమేష్ , తూర్పునూరి మల్లేష్ గౌడ్ ,చెవగోని మహేష్ గౌడ్ , మెట్టు మహేశ్వర్ రెడ్డి , మలిగే బాలకృష్ణ , పిల్లలమర్రి సాయికుమార్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ ఉప వర్గీకరణ రోస్టర్ విధానమును పున సమీక్షించాలి



**చౌటుప్పల్.ఆగస్టు 01. ప్రభాత సూర్య :** ఎస్సీ ఉప వర్గీకరణ రోస్టర్ విధానమును పున సమీక్షించాలని మాల మహానాడు నాయకులు డిమాండ్ చేశారు. ఎస్సీ ఎస్టీ ఉప వర్గీకరణ చేసుకోవచ్చంటూ సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన రోజును విద్రోహ దినంగా పాటిస్తూ శుక్రవారం మాల మహానాడు రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు మాల మహానాడు మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించి ఆర్డీవో కి శుక్రవారం వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా పలువురు మాల మహానాడు నాయకులు మాట్లాడుతూ.. ఎస్సీ ఉప వర్గీకరణ రోస్టర్ విధానంతో మాలలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని తెలిపారు. ఎస్సీ వర్గీకరణ జీవో రాకముందు ఇచ్చిన అడ్మిషన్ నోటిఫికేషన్, ఉద్యోగ నోటిఫికేషన్ లలో వర్గీకరణ అమలు చేయరాదని డిమాండ్ చేశారు. జనాభా ప్రాతిపదికన ఎస్సీలకు 20 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరారు. చౌటుప్పల్ మండలంలో రాజీవ్ యువ వికాసం పథకంలో మాలలకు అన్యాయం జరిగిందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు ఎడ్ల లింగస్వామి, సంగం నరసింహ, జువ్వి రఘుపతి, దౌడీ యాదగిరి, ఆవుల గణేష్, తగరం వెంకటేశం, యనమల నాగరాజు, జువ్వి శివ, సాతిరి భానుచందర్, ఆవుల గణేష్, కట్ట శంకర్, మనే కుమార్, గోలి స్వామి, మాద రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రానికి స్థలం కేటాయించాలి

తహసీల్దార్ కి జనగాం గ్రామస్తులు వినతి



**సంస్థాన్ నారాయణపురం, ఆగస్టు 01( ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం జనగాం గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్ర నూతన భవనాన్ని నిర్మించుటకు మునుగోడు నియోజకవర్గ శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో నిధులు మంజూరు కావడంతో నూతన భవనాన్ని నిర్మించుటకు గ్రామ కంఠంలోని ఉన్న భూమిని పరిశీలించి ఆరోగ్య ఉప కేంద్రానికి స్థలం కేటాయించాలని గ్రామ ప్రజలు మండల తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు.అనంతరం తహసీల్దార్ సానుకూలంగా స్పందించి జనగాం గ్రామంలో ఉన్న గ్రామ కంఠంలో ఉన్న భూమిని పరిశీలించి ఆరోగ్య ఉప కేంద్ర నూతన భవనానికి సరిపడా స్థలాన్ని కేటాయించడం జరుగుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బెల్లంకొండ శంకరయ్య,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు షేక్ కైసర్,మాజీ వార్డు సభ్యులు మంచాల ఏసు,నాగులపల్లి శ్రావణ్ కుమార్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బక్కతట్ల వెంకటేష్, తొలుపూరి యాదగిరి,యువజన కాంగ్రెస్ నాయకులు నాతి లక్ష్మణ్ గౌడ్ గ్రామ ప్రజలు శనిగల జంగయ్య,మంచాల దశరథ తదితరులు పాల్గొన్నారు.

# సుప్రీం కోర్ట్ ఎస్సీ ఉపవర్గీకరణ తీర్పు పై నిరసన



జిల్లా మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు కాడే శంకర్

**కరీంనగర్, ఆగస్టు 01( ప్రభాత సూర్య):** సుప్రీం వర్గీకరణ తీర్పుకు వ్యతిరేకంగా కరీంనగర్ జిల్లా కేంద్రం లోని డా.బాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద శుక్రవారం..తెలంగాణ మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు కాడే శంకర్ ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం డా.బాబాసాబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, కళ్లకు నల్లని గుడ్డను కట్టి సుప్రీం తీర్పును నిరసిస్తూ మాలలంతా ఐక్యంగా రాజ్యాంగబద్ధంగా పోరాటం చేయాలని నినాదాలు చేసారు. . ఈ సందర్భంగా తీర్పు అనేది ఎస్సీల ఐక్యత కు, తెలంగాణ రాష్ట్రం తీసుకు వచ్చిన అసంబద్ధమైన వర్గీకరణ జీవో ద్వారా మాలలకు తీవ్రఅన్యాయం జరుగుతున్న దాన్ని కండిస్తూ,బ్లాక్ డే పాటిస్తూ నిరసన వ్యక్తం చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. వర్గీకరణ అంశం అనేది దేశం లోని అన్ని రాష్ట్రాలలో అమలుకు పార్లమెంటు లో బీజేపీ నరేంద్ర మోడీ ప్రభుత్వం చట్ట సవరణ చేయలేక, తెలంగాణ లో మాత్రమే ఐక్యతగా ఉన్న ఎస్సీలలో చిచ్చుపెట్టి ఓట్ల లబ్ధికోసం విభజించడానికి మోడీ సుప్రీం కోర్ట్ ద్వారా తీర్పును రాజకీయ ఒత్తిడి తీసుకోవచ్చివర్గీకరణ ఇప్పిచ్చారనీ ఆరోపించారు. దానితో రాష్ట్ర ప్రభుత్వంసుప్రీం ఇచ్చిన గైడ్ లైన్స్ ను పాటించకుండా ,సరియైన ఎస్సీల అభివృధి లెక్కలను పరిగణలోకి తీసుకోకుండా..జీవో ను తీసుకోవచ్చి మాలలకు తీవ్ర అన్యాయం చేసిందని, ప్రభుత్వం తక్షణమే మాలలకు జరుగుతున్న నష్టాన్ని నివారించక పోతే రానున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా రాష్ట్రమంతట మాలల సత్తా చూపిస్తామని హెచ్చరించారు. ఈ కారక్రమంలో పాల్గొన్నవారు కరీంనగర్ జిల్లా మాల మహానాడు అధ్యక్షులు కాడే శంకర్ రాష్ట్ర నాయకులు దామోర్ సత్యం ఉమ్మడి కరీంనగర్ జిల్లా మాల మహానాడు సోషల్ మీడియా కోఆర్డినేటర్ జవ్వాజి అజయ్, చొప్పదండి మండలం మాల మహానాడు అధ్యక్షుడు కునుమల్ల చంద్రయ్య,రామడుగు మండలం మాల మహానాడు అధ్యక్షుడు పల్లటి చంద్రయ్య, మల్యాపురం మండలం అధ్యక్షుడు పండుగ శీను, జక్కుల బాబు, ఎట్టం కనుకయ్య, ఇరుకుల మహేందర్ ,సంబోజి సునీల్, తాళ్ల దిలీప్, పండుగ సాయి, తదితరులు పాల్గొన్నారు.

## హెూటళ్ల పై మున్సిపల్ కమిషనర్ ఆకస్మిక తనిఖీ

-వినియోగదారులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలి

-చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్ జి వెంకట్రాం రెడ్డి



**-చౌటుప్పల్.ఆగస్టు01. ప్రభాత సూర్య:** చౌటుప్పల పట్టణ కేంద్రంలోని హెూటళ్లు, బేకరీల నిర్వాహకులు శుభ్రత పాటించి, వినియోగదారులకు నాణ్యమైన ఆహారం అందించాలని లేనిపక్షంలో కేసులు నమోదు చేస్తామని చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్ జి వెంకటరామిరెడ్డి హెచ్చరించారు. శుక్రవారం 07వ వార్డు లక్కారం గ్రామ పరిధిలోని ఎల్లప్ప హెూటల్, జాతీయ రహదారి పక్కన సర్వీస్ రోడ్డులోని అరోమా కిచెన్ హెూటళ్ల పై అకస్మాత్తుగా తనిఖీ నిర్వహించారు. హెూటల్ పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రత లేకున్నా, నిల్వ ఉంచిన ఆహార పదార్థాలు ఉన్న తప్పక చర్యలు తీసుకుంటామని నిర్వాహకులను హెచ్చరించారు. బిర్యానీ, మీల్స్ వంటి వాటి తయారీని పరిశీలించారు. నాణ్యమైన వంటకాలతో భోజనం పెడుతున్నారా లేదా అని వంటగదిలోకి వెళ్లి పలు రకాల వంటకాలను, కిరాణా సామాగ్రిని స్వయంగా పరిశీలించారు. వంటకాల తయారీలో ఎటువంటి నూనెలు వాడుతున్నారని అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగుల మహా గర్జనను విజయవంతం చేయాలి

-ఎమ్మార్పీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి బోయలింగ స్వామి మాదిగ



**చౌటుప్పల్.ఆగస్టు 01. ప్రభాత సూర్య :** ఈనెల 13న హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో జరిగే వికలాంగుల మహా గర్జనను విజయవంతం చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి మాదిగ అన్నారు. శుక్రవారం చౌటుప్పల్ మండలం మార్కెట్ యార్డ్ లో ఎమ్మార్పీఎస్, వికలాంగుల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ఎఐసిసి ఎన్నికల హామీ ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికలలో వికలాంగులకు వెంటనే రాజకీయ రిజర్వేషన్ ప్రకటిస్తూ చట్ట సవరణ ఆర్డినెన్స్ ఆదేశాలు జారీ చేయాలన్నారు.ఎన్నికల హామీ ప్రకారం వికలాంగుల పెన్షన్ 6000/-, ఇతర ఆసరా పెన్షన్లు 4000/-, తీవ్ర వైకల్యం గల వికలాంగులకు 15000/-లు వెంటనే ఇవ్వాలన్నారు. మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఈ నేల 13న హైదరాబాద్ ఎల్బి స్టేడియంలో లక్షలాది మంది వృద్ధులు, వితంతువులు, వికలాంగుల మహా గర్జన నిర్వహిస్తామని ఈ మహా గర్జనకు లక్షలాదిమంది వృద్ధులు, వికలాంగులు, తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మున్సిపాలిటీ అధ్యక్షులు ఎర్ర శంకర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు చీమకడ్ల శ్రీనివాస్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఎర్ర గౌతం మాదిగ, ఎమ్మార్పీఎస్ తళసింగారం గ్రామ శాఖ అధ్యక్షులు దొనకొండ కిరణ్ మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కోయలగూడెం వెంకటేష్ లు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీకి బీరువా బహుకరణ



**సంస్థాన్ నారాయణపురం,ఆగస్టు 01( ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం గుడి మల్కాపురం గ్రామానికి చెందిన కమ్యూనిస్ట్ నాయకుడు మన్నె భీమా రెడ్డి జ్ఞాపకార్థం ఆయన పెద్ద కుమార్తె జిట్టా విజయలక్ష్మి, అల్లుడు వీర రెడ్డి, మనవళ్ళు జిట్టా మధుసూదన్ రెడ్డి, మహేష్ రెడ్డి లు 8వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం గుడిమల్కాపురం గ్రామ పంచాయతకి బీరువాను బహుకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ ఉజ్వల భవిష్యత్తు కోసం ఎంతగానో కృషి చేసారని కొనియాడారు. మన్నె భీమా రెడ్డి జ్ఞాపకార్థం భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, స్నేహితులు పాల్గొన్నారు.

## పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు

-మొక్కలు పంపిణీ చేసిన మున్సిపల్ కమిషనర్ జి వెంకట్రాం రెడ్డి



**చౌటుప్పల్.ఆగస్టు 01. ప్రభాత సూర్య :** పచ్చని చెట్లు.. ప్రగతికి మెట్లు అని, జీవకోడికి ప్రాణవాయువనించే వాటిని కాపాడుకోవడం మనందరి బాధ్యత అని చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్ జి వెంకట్రామిరెడ్డి అన్నారు. 100 రోజుల ప్రణాళిక కార్యచరణలో భాగంగా లక్కారం వినాయక నగర్ 07 వ వార్డులో శుక్రవారం మున్సిపల్ కమిషనర్ జి వెంకట్రాం రెడ్డి మొక్కలు పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు.అదే విధంగా డ్రైడే ఫ్రైడే కార్యక్రమంలో భాగంగా వార్డులో ఆర్ పి , ఏఎన్ఎంలు,ఆశ వర్కర్లతో కలిసి ఆయన కాలనీలో పర్యటించి పరిసరాల పరిశుభ్రతపై దృష్టి సారించారు. మురుగు నీరు పేరుకుపోయి లార్వా ఉన్నటువంటి నీటి తొట్టిలను శుభ్రం చేయించారు. ఇళ్లలో నీరు నిల్వ ఉండే నీటి తొట్టిలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు సూచించారు. ఈ వర్షాకాలంలో దోమల వల్ల డెంగ్యూ,మలేరియా వంటి వ్యాధులు రాకుండా నియంత్రించేందుకు తగు చర్యలు తీసుకోవాలని పారిశుద్ధ్య కార్మికులను ఆదేశించారు. అనంతరం పట్టణ కేంద్రంలోని పైలాన్ పార్క్ ను సందర్శించి అక్కడ జరుగుతున్నటువంటి పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ మహేష్,శానిటేషన్ ఇన్స్పెక్టర్ హనుమాన్ ప్రసాద్, ఈఈ రేణు కుమార్, జవాన్ నరసింహ, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

## ఇందిరాగాంధీ సొసైటీ నూతన అధ్యక్షులు సంకూరి జయప్రకాశ్ కు సన్మానం



**గండిపేట్, : సూర్య ప్రతినిధి** ఇందిరాగాంధీ సొసైటీ నూతన అధ్యక్షులు సంకూరి జయప్రకాశ్ ఎన్నిక కావడం తమకు ఎంతో సంతోషంగా ఉందని పలు పార్టీల నాయకులు అన్నారు. ఈ మేరకు వారు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. శుక్రవారం బాబుల్ రెడ్డినగర్ కాలనీలోని బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ, బీజేపీ పార్టీ కాలనీ యువకులు అందరూ కలసి అభినందించి వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జయప్రకాశ్ మాట్లాడుతూ.. సొసైటీ తరపున అభివృద్ధి కోసం పని చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సోమ శ్రీనివాస్ గుప్తా, కాళిదాసు, కే రామలింగయ్య గుప్తా, మల్లేష్, ఓం ప్రకాష్, బాలరాజ్ యాదవ్, సోమ అశోక్, రవి ముదిరాజ్, సోమ సందీప్, పి.జగన్, రమేష్ రెడ్డి, గోపాల్ నాయక్, కిషన్ నాయక్, బీంరెడ్డి, వీర రాఘవ చార్యులు, ఎస్.హనుమంత్ సాగర్, రాధకిషన్, పరిహార్ విజయ్, అరుణ్, రవి, ఆకుల శ్రీనివాస్, సూపురాజ్ తదితరులు పాల్గొన్నారు.

# కుమ్మర్లు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి..

ఎదరిపల్లి ప్రవీణ్ కుమార్ శాలివాహన



**సంస్థాన్ నారాయణపురం, ఆగష్టు 01( ప్రభాత సూర్య):** కుమ్మర్లు ఆర్థికంగా, విద్య, వైద్య, రాజకీయ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని కుమ్మర సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా కన్వీనర్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ అన్నారు. వీరితోపాటు కో కన్వీనర్ గోపాల్ ఇతర సభ్యులతో కలిసి సంస్థాన్ నారాయణపురం మండలం నూతన కమిటీ అన్ని గ్రామాల ప్రజల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంస్థాన్ నారాయణపురం కన్వీనర్ గా చిలువేరు శంకర్, కో కన్వీనర్లుగా చిలివేరు సైదులు,ఖమ్మంపాటి లక్ష్మణ్, సభ్యులుగా మురుగంటి శ్రీనివాసులు, చిలివేరు యాదయ్య, గుడ్డుపల్లి సత్యనారాయణ, చిలువేరు చిన్నస్వామి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా దరిపల్లి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. అమ్మవారి దేవాలయాల్లో కుమ్మర్లను పూజారిగా కొనసాగించాలని ప్రభుత్వాన్ని కోరారు. కుమ్మర్లను కులం బీసీ-బి నుండి బీసీ-ఏ లో చేర్చాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కుమ్మర్లకు పింఛన్లు అందించాలని కోరారు. కుండలు తయారు చేసే మట్టిని ఉచితంగా వారికి అందించాలని కోరారు. తదనంతరం యాదాద్రి భువనగిరి జిల్లా కన్వీనర్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ తోపాటు మండల కమిటీ మొల్లమాంబ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ నూతన కమిటి సమావేశంలో సంస్థాన్ నారాయణపురం మండలంలోని వివిధ గ్రామాల కుల పెద్దలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దరిపల్లి ప్రవీణ్ కుమార్, ఓరుగంటి గోపాల్ తాడూరి డిసిఎం ఆంజనేయులు, తాడూరి సత్యం, టౌన్ కుమ్మరి సంఘం ప్రెసిడెంట్ సిలివేరు నరసింహ,సభ్యులు తెలంగాణ బిక్షం, చిలువేరు నారాయణ, చిలువేరు వెంకటేశం, చిలివేరు నరసింహ, చిలివేరు అంజయ్య, చిలువేరు సోమయ్య, మురిదొడ్డి శ్రీను కొట్లూరి నవీన్ చిలువేరు శంకర్, చిలువేరు జంగయ్య, బిక్షమయ్య, చిలువేరు రమేష్, మంచాల యాదయ్య చిలువేరు జంగయ్య, చిలివేరు శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి పరిసరాల్లోని మురుగునీటి కాలువల్లో నీరు నిలవకుండా చూసుకోవాలని




**భువనగిరి, ఆగష్టు 01(క్రైమ్ మిర్రర్):** ప్రస్తుతం నెలకొన్న వాతావరణ పరిస్థితులు డెంగ్యూ దోమల వృద్ధికి అనుకూలంగా మారాయి. ఈ నేపథ్యంలో, గృహాలు, కార్యాలయాల పరిసరాల్లో నిలిచి ఉన్న నీటిని తొలగించి, దోమల సంతానోత్పత్తిని అరికట్టాలని ప్రజలను ఆరోగ్య శాఖ కోరింది. డెంగ్యూ దోమలు పగటిపూట కూడా కుట్టే అవకాశం ఉన్నందున, కిటికీలు, తలుపులకు దోమ తెరలు అమర్చుకోవాలని, పడకలు, ఉయ్యాలలకు కూడా దోమల వలలు ఉపయోగించాలని సూచించారు. దోమల నివారణ మందులను వాడాలని, ఇంటి పరిసరాల్లోని మురుగునీటి కాలువల్లో నీరు నిలవకుండా చూసుకోవాలని అధికారులు తెలిపారు. నీటి ద్వారా సంక్రమించే వ్యాధుల నియంత్రణకు.. గ్యాస్ట్రోఎంటెరిటిస్, కామెర్లు, టైఫాయిడ్ వంటి నీటి ద్వారా సంక్రమించే వ్యాధుల కేసులు కూడా పెరుగుతున్నందున, ప్రజలు మరిగించిన లేదా శుద్ధి చేసిన నీటిని మాత్రమే తాగాలని ఆరోగ్య శాఖ ఆదేశించింది. భోజనానికి ముందు, తర్వాత చేతులను శుభ్రంగా కడుక్కోవాలని, నిల్వ ఉన్న ఆహార గాలి ద్వారా సంక్రమించే వ్యాధుల పట్ల అప్రమత్తత.. వైరల్ ఫీవర్లు, ఇన్ఫ్లుయెంజా వంటి గాలి ద్వారా సంక్రమించే వ్యాధుల పట్ల కూడా అప్రమత్తంగా ఉండాలని వైద్యనిపుణులు సూచిస్తున్నారు. "అనారోగ్యంతో ఉన్నవారితో కరచాలనం చేయకుండా ఉండటం, చేతి శానిటైజర్లను ఉపయోగించడం, తుమ్మేటప్పుడు లేదా దగ్గేటప్పుడు రుమాలు ఉపయోగించడం వంటి ప్రాథమిక దగ్గు నియమాలను పాటించాలి" కౌన్సిలర్ పంగ రెక్క స్వామి అన్నారు. కాలానుగుణంగా వచ్చే వ్యాధుల బారిన పడకుండా ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, వ్యక్తిగత ఆరోగ్య పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆరోగ్య శాఖ విజ్ఞప్తి చేసింది.ప్రతి వారం 'శుక్రవారం డ్రై డే' ఈ కార్యక్రమం లో మాజీ కౌన్సిలర్ పంగరెక్క స్వామి, మాజీ కౌన్సిలర్ తంగేళ్లపల్లి శ్రీవాణి రవికుమార్, అంగన్వాడీ టీచర్ నాగమణి, కోప్షన్ సబితాగోపాల్,సానిటరీ ఇన్స్పెక్టర్ రజిత, అంగన్వాడీ నాగమణి, గొర్రెంకల లక్ష్మి, హామీద్, జవాన్, నర్సింగరావు, సత్యనారాయణ, వార్డు ఆఫీసర్ సబితా తేజశ్రీ, వార్డు ప్రజలు, తదితరులు పాల్గొన్నారు

## ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమం ద్వారా నల్లగొండ జిల్లాలో బాల కార్మికులకు విముక్తి కల్పించిన నల్లగొండ పోలీసు శాఖ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్



**నల్గొండ ఆగష్టు 1 ప్రభాత సూర్య** పలకా బలపం పట్టి బడిబాట పట్టాల్సిన బాలలను వెట్టిచాకిరీతోనే బంధీ అయిపోతున్న పసిబాల్యాన్ని తమ చేతులతో ఒడిసి పట్టుకుని వారిని విముక్తుల్ని చేసింది నల్లగొండ జిల్లా పోలీసు. ఒక్కరు కాదు ఇద్దరు కాదు ఏంకంగా 106 మంది పసిపిల్లల భవితవ్యం అంధకారంలో మునిగిపోకుండా కాపాడింది. కేంద్ర హోంశాఖ ఆదేశాల ప్రకారం రాష్ట్ర పోలీస్ శాఖ నేతృత్వంలో ప్రతీ ఆరు నెలలకొసారి ఆపరేషన్ స్మైల్, ఆపరేషన్ ముస్కాన్ మైనర్లను, వీధిబాలలను, ఇటుకబట్టీలో నిర్బంధ కార్మికులుగా ఉన్నవారిని, ముష్టి మాఫియా చేతుల్లో బందీలుగా ఉన్నవారిని,ఇండస్ట్రియల్ కంపెనీల్లో పని చేసే వారిని కాపాడేందుకు ఈ కార్యక్రమాలను చేపడుతున్న సంగతి అందరికీ తెలిసిందే. నల్లగొండ జిల్లా పరిధిలోని మూడు సబ్ డివిజన్లలో ఎస్పీ నేతృత్వంలో పోలీస్ శాఖ, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ,లేబర్ డిపార్ట్మెంట్, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ డిపార్ట్మెంట్, వివిధ డిపార్ట్మెంటు అధికారుల సమన్వయంతో టీమ్ లుగా ఏర్పడి ఒక్క జూలై నెలలోనే 90 కేసుల్లో 106 మంది పిల్లలను రెస్క్యూ చేయడం వీరిలో 94 మంది బాలలు 12 మంది బాలికలు వీరంతా ఎక్కువగా ఇతర రాష్ట్రాలు బీహార్, చత్తీస్గడ్, ఒరిస్సా, యూపీ మరియు ఆంధ్రప్రదేశ్ కి చెందిన వారు కావడం గమనార్హం. బాల కార్మికులకు చేత పనులు చేయించుకుంటే కఠిన చర్యలు కాపాడాల్సిన బాధ్యత మనందరిపైనా ఉన్నదని,బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం బాధ్యతాయుతంగా కృషి చేయాలని అన్నారు.బాల కార్మికులకు చేత పనులు చేయిస్తున్న వారిని గుర్తించి వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారువీధి బాలలను, బాల కార్మికులను చూసినప్పుడు, డయల్- 100 లేదా 1098 లేదా స్థానిక

## మాన్ సూన్ స్పెషల్ డ్రైవ్ లో భాగంగా పలు కాలనీలో పర్యటించిన డిప్యూటీ కమిషనర్ శశిరేఖ....



**మియాపూర్ ప్రభాత సూర్య :** వర్షాకాల ప్రత్యేకపారిశుద్ధ్య కార్యక్రమంలో భాగంగా డిప్యూటీ కమిషనర్ శశిరేఖ, పట్టణ ప్రణాళిక విభాగం ఏసిపి నాగిరెడ్డి , జిహెచ్ఎంసి ఆయా శాఖల సంబంధిత అధికారులతో కలిసి శుక్రవారం మియాపూర్ డివిజన్ పరిధిలోని అమన్ కాలనీ చిరంజీవి నగర్ ప్రగతి ఎనక్లేవ్ కాలనీలలో పాదయాత్ర చేసిన మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. పారిశుద్ధ్య చర్యల స్పెషల్ డ్రైవ్లో భాగంగా డిప్యూటీ కమిషనర్ తో పాటు జీహెచ్ఎంసీ సిబ్బందితో కలసి మియాపూర్ డివిజన్ పరిధిలోని చిరంజీవి నగర్, అమన్ కాలనీ, ప్రగతి ఎనక్లేవ్ కాలనీల్లో పాదయాత్ర చేస్తూ కాలనీల ప్రజలను చైతన్య పరుస్తూ తడి, పొడి చెత్తను వేర్వేరుగా నిల్వ చేయాలని, వర్షపునీరు ఇంటి పరిస రాల్లో నిలువ ఉండకుండా చూడాలని సూచించారు, చిరంజీవి నగర్, అమన్ కాలనీ ప్రగతి ఎనక్లేవ్ కాలనీలలో మౌళికవసతులు కల్పించడమే ప్రధాన ద్యేయంగా ముందుకు సాగుతున్నామని, కాలనీల ప్రజలకు అందుబాటులో ఉంటూ డ్రైనేజీ, మంచినీటి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. మియాపూర్ డివిజన్ అభివృద్ధికోసం పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ సహకారంతో ముందుకు వెళ్లడం జరుగుతుందని డివిజన్ పరిధిలో మంజూరైన అభివృధి పనులను విడతల వారిగా పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చేల కృషి చేస్తామని ఈ సంధర్బంగా కార్పొరేటర్ శ్రీకాంత్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి అధికారులు డిఈ దుర్గాప్రసాద్, శానిటేషన్ సూపర్వైజర్ శ్రీనివాస్, ఎంటమాలజి ఏఈ చిన్న రమావత్, శానిటేషన్ ఎస్ఆర్పి మహేష్, స్థానిక నాయకులు, సుప్రజ, మహమ్మద్ ఖాజా, అఫ్రోజ్,జహంగీర్,రామ్ ప్రభు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రభాత సూర్య ఎఫెక్ట్.....



**పేరుకేమో హైటెక్ లోన చూస్తే లోటెక్ వార్తకి స్పందించిన అధికారులు..** మాదాపూర్ ప్రభాత సూర్య : గురువారం ప్రచురించిన వార్త కథనానికి పేరుకేమో హైటెక్ లోన చూస్తే లోటెక్ అను వార్త కథనానికి డ్రైనేజీ నీరు పొంగి పొర్లి రోడ్ పైన విద్యార్థులు, ప్రజలు, వాహన దారుల, ఐ టీ ఎంప్లాయిస్, వ్యాపారులు ఇక్కట్లను ప్రభాత సూర్య పత్రిక ద్వారా తెలిపిన విషయం విదితమే ఈ డ్రైనేజీ సమస్య పై స్పందించిన అధికారులు మాదాపూర్ డివిజన్ పరిధిలోని వడ్డెర బస్తీ, గుట్టల బేగంపేట్, కాకతీయ హిల్స్, ప్రాంతాలలో శుక్రవారం హెచ్ఎం డబ్ల్యు ఎస్అండ్ ఎస్ బీ అధికారులు పర్యటించి సమస్యను కొలికి తెచ్చారు. సమస్య తీరినందుకు స్థానికులు ధన్యవాదాలు తెలుపుతూ వార్త కథనం తమ పత్రికలో ప్రచురించి సంబంధిత అధికారుల దృష్టి కి తీసుకువచ్చిన పాత్రికేయులకు ధన్యవాదములు తెలిపారు. మళ్లీ ఎప్పుడు ఇలా అలసత్వం జరగకుండా పిర్యాదు చేసిన వెంటనే ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని స్థానికులు అధికారులను కోరారు.

## ఆగస్టు 1 ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ల విద్రోహ దినం



**నల్గొండ ఆగస్టు1 ప్రభాత సూర్య** శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో జెసికి మాల మహానాడు ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేసి తదానంతరం మాట్లాడారు ఆగస్టు 1 తేదీన సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణ తీర్పును వ్యతిరేకిస్తూ ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్ల విద్రోహ దినంగా పాటిస్తూ మరియు వర్గీకరణలో మాలలకు మూడవ గ్రూపులో చేర్చి రోస్టర్ విధానం ప్రభుత్వం తేవడం వలన విద్యార్థులకు మరియు ఉద్యోగుల లో తీవ్ర అన్యాయం జరిగింది కావున తెలంగాణ ప్రభుత్వం రోస్టర్ విధానాన్ని రద్దు చేయాలని ఈరోజు నల్గొండ జిల్లా జాయింట్ కలెక్టర్ కి అద్దంకి రవీందర్ జిల్లా అధ్యక్షుడు జాతీయ మాలల ఐక్యవేదిక ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో గోలి సైదులు జాతీయ మాల మహానాడు స్టీరింగ్ కమిటీ నెంబర్ తెల్గమల యాదగిరి మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వల్కి వెంకన్న జాతీయ మాల ఐక్యవేదిక జిల్లా ఉపాధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు

## కుమ్మర్లు రాజకీయాల్లో ముందుండాలి

:దరిపల్లి ప్రవీణ్ కుమార్



**చౌటుప్పల్.ఆగస్టు1. ప్రభాత సూర్య:** కుమ్మరి కులస్తులు రాజకీయంగా చైతన్య వంతులుగా ఉండాలని యాదాద్రి భువనగిరి జిల్లా కన్వీనర్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ అన్నారు. శుక్రవారం చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం లక్కారం పరిధిలోని జయశ్రీ ఫంక్షన్ హాల్ లో మండల కేంద్రంలోని వివిధ గ్రామాల కుమ్మర్లతో సమావేశం ఏర్పాటు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన అడ్అక్ కమిటీని ఎన్నుకున్నారు. చౌటుప్పల్ మండల కన్వీనర్ గా సిలివేరు శ్రీనివాస్ ను, కో-కన్వీనర్ గా సిలువేరు వెంకటేష్ , తాడూరి వెంకటేష్ ను,సభ్యులుగా తిగుళ్ల నరసింహ,కోర్పూరి లింగయ్య, బొడ్డుపల్లి మల్లేష్, పోలేపల్లి ముత్యాలు, సిలివేరు నరేష్, రాదరపు జంగయ్యలను సభ్యులుగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా కన్వీనర్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం కుమ్మరి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, కుమ్మర్లకు ప్రత్యేక నిధులు కేటాయించాలని, కుమ్మరి కులవృత్తి చేసుకునే వారికి ఉచితంగా మట్టిని అందించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ తాడూరి శిరీష పరమేష్, జిల్లా కో కన్వీనర్ ఓరుగంటి గోపాల్, మాజీ ఉప సర్పంచ్లు మల్కాజిగిరి కృష్ణ, తీగుళ్ల చంద్రయ్య, నాయకులు చిలువేరు జంగయ్య, నరసింహ, వెంకటేష్, గాలయ్య, ముత్యాలు, వెంకటేష్, నరసింహ, శ్రీకాంత్, కృష్ణ,నరసింహ, అంజయ్య, మల్లేష్, జిల్లా నాయకులు తాడూరి సత్యం, తాడూరి ఆంజనేయులు, బొడ్డుపల్లి రాజు తదితర కుమ్మర్లు పాల్గొన్నారు.

## అనుష్కా శెట్టి 'ఘాటి' రిలీజ్ అప్పుడేనా?



అనుష్కా శెట్టి ప్రధాన పాత్రలో నటించిన చిత్రం 'ఘాటి'. ఈ సినిమాలో విక్రమ్ ప్రభు మరో కీలక పాత్రలో నటించారు. యూవీ క్రియేషన్స్ సమర్పణలో జాగర్ల మూడి రాధాకృష్ణ (క్రిష్) దర్శకత్వంలో రాజీవ్ రెడ్డి, సాయిబాబు జాగర్లమూడి నిర్మించారు. జూలైలో విడుదల కావాల్సిన ఈ సినిమా రిలీజ్ వాయిదా పడిన సంగతి తెలిసిందే. కాగా ఈ సినిమాను నవంబరులో రిలీజ్ చేసే ఆలోచనలో ఉన్నారట మేకర్స్. వీఎఫ్ఎక్స్ వర్క్ పై మరింత శ్రద్ధ పెట్టి, మంచి క్వాలిటీతో ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలన్నది టీమ్ ప్లాన్. దీంతో ఓ దశలో సెప్టెంబరులో రిలీజ్ అనుకున్నప్పటికీ నవంబరులో అయితే మరిన్ని థియేటర్స్ కూడా దొరకుతాయని, పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ కు మరింత సమయం లభిస్తుందని కూడా చిత్రయూనిట్ ఆలోచిస్తోందట. అయితే ఈ విషయంపై అధికారిక సమాచారం అందాల్సి ఉంది. 'ఘాటి' సినిమా తెలుగు, తమిళ, హిందీ, మలయాళంతో సహా పలు భాషల్లో పాన్ ఇండియా స్థాయిలో రిలీజ్ కానుంది. ఈ సినిమాకు సంగీతం: నాగవెల్లి విద్యాసాగర్.

## శివకార్తికేయన్ 'మదరాశి' నుంచి 'సెలవిక కన్నమ్మా' రిలీజ్

తమిళ నటుడు శివకార్తికేయన్ నటిస్తున్న తాజా చిత్రం 'మదరాశి' ఈ సినిమాకు దిగ్గజ దర్శకుడు మురుగదాస్ దర్శకత్వం వహిస్తుండగా.. శ్రీ లక్ష్మీ మూవీస్ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. 'అమరన్' వంటి బ్లాక్ బస్టర్ తర్వాత శివకార్తికేయన్ నుంచి ఈ సినిమా వస్తుండటంతో మూవీపై అభిమానుల్లో భారీ అంచనాలు ఉన్నాయి. ఇక ఈ చిత్రం సెప్టెంబర్ 5, 2025న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. కన్నడ నటి రుక్మిణి కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రానికి అనిరుధ్ రవిచందర్ దర్శకత్వం వహిస్తున్నాడు. తాజాగా ఈ చిత్రం నుంచి మేకర్స్ మొదటి సింగిల్ 'సెలవిక కన్నమ్మా' అనే పాటను విడుదల చేశారు. లవ్ ఫెయిల్యూర్‌గా ఈ పాట ఉండబోతుందని లిరిక్స్ చూస్తే అర్థమవుతుంది.








## ఓటీటీలో 'హరి హర వీరమల్లు'.. నెలరోజుల్లోనే స్ట్రీమింగ్!

పవన్ కల్యాణ్ నటించిన తొలి పాన్-ఇండియన్ సినిమ 'హరి హర వీరమల్లు' నెలరోజుల్లోనే ఓటీటీలోకి రానుంది. ఈమేరకు సోషల్‌మీడియాలో వైరల్ అవుతుంది. జులై 24న విడుదలైన ఈ చిత్రానికి క్రిష్, జ్యోతికృష్ణ సంయుక్తంగా దర్శకత్వం వహించారు. సుమారు రూ. 250 కోట్లతో ఎ.ఎం.రత్నం నిర్మించారు. అయితే, మొదటి ఆటతోనే భారీ డిజాస్టర్ టాక్ రావడంతో బాక్సాఫీస్ వద్ద పెద్దగా ప్రభావం చూపలేకపోయింది. దీంతో సుమారు రూ. 110 కోట్ల గ్రాస్ కలెక్షన్స్ మాత్రమే సాధించినట్లు తెలుస్తోంది. అయితే, ఇప్పుడు ఈ చిత్రం ఓటీటీలోకి రానుందని పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతుంది. 'హరి హర వీరమల్లు' ఓటీటీ హక్కులను అమెజాన్ ప్రైమ్ వీడియో కొనుగోలు చేసింది. ఈ క్రమంలో ఆగష్టు 22న ఈ చిత్రాన్ని ఓటీటీలో విడుదల చేయాలని మొదట డీల్ సెట్ చేసుకున్నారట. అయితే, సినిమా డిజాస్టర్‌గా మిగలడంతో నిర్మాతలు తమ ప్లాన్‌లో మార్పులు చేస్తున్నట్లు ఇండస్ట్రీలో టాక్ వైరల్ అవుతుంది. తాజా సమాచారం ప్రకారం వీరమల్లు డిజిటల్ విడుదల విషయంలో పరిశీలిస్తున్నారట.. ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా స్ట్రీమింగ్‌కు తీసుకురావలనే ప్లాన్‌లో ఉన్నారట. అదే జరిగితే 30రోజుల్లోనే ఓటీటీలోకి వచ్చేసినట్లు అవుతుంది. అయితే, ఓటీటీ విడుదల విషయంలో మేకర్స్ ఎలాంటి ప్రకటన చేయలేదు. 'హరి హర వీరమల్లు' విడుదలతోపాటు వివాదాలను కూడా తీసుకొచ్చింది. కోహినూర్ వజ్రానికి చరిత్రలో ఒక ప్రత్యేక స్థానమున్నది. దానిది అంతర్జాతీయ ఖ్యాతి. అయితే, ఈ చారిత్రక అంశాల మధ్య వీరమల్లు అనే కల్పిత పాత్రను ప్రవేశపెట్టి ఈ సినిమా తీయడంతో చాలామంది తప్పుబట్టారు. కల్పిత వీరమల్లు ఔరంగజేబుతో పోరాడి గోల్కొండకు వజ్రాన్ని ఎలా తీసుకువస్తాడనేది సినిమా కథగా చెప్పడం ఏంటంటూ విమర్శించారు. ఫాంటసీ పేరుతో చరిత్రను వక్రీకరించడం.. ఆ వక్రీకరణ ద్వారా సమాజంలో విద్వేషాలను రెచ్చగొట్టేలా సినిమా ఉందంటూ కొందరు పేర్కొన్నారు. ఇలా అనేక కారణాల వల్ల సినిమాకు ఎక్కువ నష్టం జరిగింది.

## కింగ్డమ్ ఫస్ట్‌డే కలెక్షన్స్.. కెరీర్ బిగ్గెస్ట్ ఓపెనింగ్

హీరో విజయ్ దేవరకొండ కోటి ఆశలు పెట్టుకున్న కింగ్డమ్ మూవీ జూలై 31న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ సినిమాకు కొంత నెగెటివ్ టాక్ ఉన్నప్పటికీ పాజిటివ్ టాకే ఎక్కువగా వినిపిస్తోంది. దీంతో ఫస్ట్ రోజు కలెక్షన్స్ ఎంతన్నదానిపై అందరి దృష్టి పడింది. కానీ, ఎవరి లెక్కలకు అందనంతంగా భారీ కలెక్షన్స్ వచ్చాయి. కింగ్డమ్.. తొలి రోజు ఏకంగా రూ.39 కోట్లు రాబట్టింది.

**హిట్టు కొట్టినం :** ఈ మేరకు చిత్రయూనిట్ అధికారికంగా పోస్టర్ రిలీజ్ చేసింది. ఈ పోస్టర్‌ను రౌడీ హీరో షేర్ చేస్తూ మనం (హిట్) కొట్టినం అని సంతోషాన్ని వ్యక్తం చేశాడు. ఇది విజయ్ దేవరకొండ కెరీర్‌లోనే బిగ్గెస్ట్ ఓపెనింగ్..! ఇకపోతే కింగ్డమ్ వీకెండ్‌లో రాలేదు, అందులోనూ హాలీడే అసలే లేదు. అయినా ఈ రేంజ్‌లో కలెక్షన్స్ రావడంతో విజయ్ ఫ్యాన్స్ ఫుల్ ఖుషీ అవుతున్నారు. లైగర్ మూవీ వచ్చినప్పుడు ఎన్నెన్ని మాటలన్నారు.. అప్పుడు ఎత్తిన నోళ్లు దించుకునేలా మా హీరో కింగ్డమ్‌తో సమాధానం చెప్పాడని సంతోషపడుతున్నారు.

**ఆ సినిమాలతోనే పోటీ :** అయితే ఈ చిత్రానికి.. మహావతార్ నరసింహ, సయారా చిత్రాల నుంచి గట్టి పోటీనే ఉంది. హరిహర వీరమల్లును జనాలు ఎలాగో లైట్ తీసుకున్నారు కాబట్టి ఇదేమంత పోటీ కాదు. మున్ముందు కింగ్డమ్ ఎన్ని బాక్సాఫీస్ రికార్డులు బ్రేక్ చేస్తుందో చూడాలి! కింగ్డమ్ సినిమా విషయానికి వస్తే.. విజయ్ దేవరకొండ, భాగ్యశ్రీ బోర్సే హీరోహీరోయిన్లుగా నటించారు. సత్యదేవ్, వెంకటేశ్, కసిరెడ్డి కీలక పాత్రలు పోషించారు. జెర్సీ ఫేమ్ గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం వహించగా సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మించారు. అనిరుద్ రవిచందర్ సంగీతం అందించాడు





## నాని 'ది ప్యారడైజ్' గ్యాంగ్‌స్టర్ లుక్ వైరల్.. 2026లో మోస్ట్ అవైటెడ్ మూవీగా..!

దసరా విజయంతో నేషనల్ లెవెల్‌కి ఎదిగిన నేచురల్ స్టార్ నాని, ఇప్పుడు మరోసారి డైరెక్టర్ శ్రీకాంత్ ఓదెలతో జట్టుకట్టాడు. ఈ కాంబినేషన్‌లో రూపొందుతున్న కొత్త యాక్షన్ డ్రామా 'ది ప్యారడైజ్' టాలీవుడ్‌లో ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారింది. ఈ సినిమాను నాని కెరీర్‌లోనే అతిపెద్ద బడ్జెట్‌తో రూపొందిస్తున్నారు. 1980-90 సమయంలో హైదరాబాదు గ్యాంగ్‌స్టర్ బ్యాక్‌డ్రాప్‌లో ఈ చిత్రాన్ని తెరకెక్కించనుండగా, ఈ ప్రాజెక్ట్‌ను 2026 మార్చి 26న గ్లోబల్‌గా విడుదల చేయనున్నారు. ఇటీవల లీక్ అయిన నాని లుక్ ఇప్పుడు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. పొడవాటి జుట్టు, గడ్డంతో నాని మాస్ గ్యాంగ్‌స్టర్‌గా కనిపిస్తున్న ఈ లుక్‌కి అభిమానులు ఫిదా అయ్యారు. "ఇది నాని కెరీర్‌లో బెస్ట్ లుక్" అంటూ కామెంట్ల వర్షం కురుస్తోంది. గతంలో 'దసరా'లో వచ్చిన రఫ్ అండ్ టఫ్ లుక్‌ను మించి ఉండేలా ఈ గెటప్ ఉండడం సినిమాపై అంచనాలను పెంచేస్తోంది. నాని ఈ సినిమాకోసం ఫిజికల్‌గా చాలా మారిపోయారు. లీన్‌గా, మసిల్డ్ బాడీతో అద్భుతంగా ట్రాన్స్‌ఫామ్ అయిన నాని, ప్రత్యేకమైన బాడీ లాంగ్వేజ్, యాటిట్యూడ్‌తో స్క్రీన్‌ను షేక్ చేయబోతున్నారని ఇండస్ట్రీలో టాక్.సినిమాకు అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్ అందిస్తున్నాడు. ఆల్బమ్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి. మోహన్ బాబు, కయాదు లోహార్, రాఘవ జూయల్ వంటి నటులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి శ్రీకర స్టూడియోస్ సమర్పిస్తున్నారు. ఇప్పటికే రిలీజ్ అయిన 'రా స్టేట్‌మెంట్' వీడియోకు విశేష స్పందన వచ్చింది. ప్యారడైజ్‌కి సంబంధించిన ప్రతి అప్డేట్‌కు ప్రేక్షకులు ఉత్సాహంగా స్పందిస్తున్నారు. ఈ క్రేజ్ చూస్తుంటే, 'ది ప్యారడైజ్' 2026లోనే కాదు, నాని కెరీర్‌లో కూడా ఓ మైలురాయిగా నిలవనుందని నిశ్చయంగా చెప్పవచ్చు. మూవీ కోసం ఫ్యాన్స్ అయితే ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.



## అశ్విన్‌బాబు బర్త్ డే స్పెషల్.. వచ్చినవాడు గౌతమ్ నుంచి పోస్టర్ రిలీజ్



అశ్విన్‌బాబు హీరోగా మామిడాల ఎం.ఆర్.కృష్ణ దర్శకత్వంలో టి.గణపతిరెడ్డి రూపొందిస్తున్న మెడికల్ యాక్షన్ మిస్టరీ 'వచ్చినవాడు గౌతమ్'. ఇవాళ (ఆగస్టు 1) అశ్విన్ బాబు బర్త్ డే సందర్భంగా ఆయనకు విషెస్ చెబుతూ మేకర్స్ ఒక పోస్టర్‌ను రిలీజ్ చేశారు. ఇందులో అశ్విన్‌బాబు ఇంటెన్స్ లుక్‌లో కనిపించాడు. కాగా, ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదలైన టీజర్ మంచి బజ్ క్రియేట్ చేసింది. 'ధర్మం దారి తప్పినప్పుడు.. ఏ అవతారం రానప్పుడు.. వచ్చినవాడు గౌతమ్' అంటూ మంచు మనోజ్ వాయిస్ ఓవర్‌తో మొదలయ్యే టీజర్ కథానేపథ్యం, యాక్షన్ ఆసక్తిని రేకిత్తించాయి. ఈ సినిమా షూటింగ్ దాదాపుగా పూర్తయ్యింది. ఇటీవల భారీ బడ్జెట్‌తో హైవోల్టేజ్ క్లైమాక్స్ యాక్షన్ సీక్వెన్స్ షూట్ పూర్తి చేశారు. హై టెక్నాలజీతో ఈ యాక్షన్ సీక్వెన్స్ తీశారు.ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. త్వరలోనే రిలీజ్ డేట్ ప్రకటించనున్నారు. రియా సుమన్ హీరోయిన్ గా నటిస్తున్న ఈ చిత్రంలో అయేషా ఖాన్, మురళీ శర్మ, సచిన్ ఖేడేకర్, అజయ్,%ఖు% గణేష్, కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి ఎం.ఎన్. బాల్ రెడ్డి సినిమాటోగ్రఫీ, గౌర హరి మ్యూజిక్ అందిస్తున్నారు. %వీ =% వర్మా ఎడిటర్.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G.
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.